

ప్రజా దినపత్రిక

# సూర్య

www.suryaa.com


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 16 డిసెంబర్ 2025 పేజీలు 8


17న మూడవ విడత ఎన్నికల పోలింగ్‌కు

## అన్ని ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జిల్లాలో మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన విధంగా ఈ నెల 17 వ తేదీన జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న జడ్చర్ల, బాలానగర్, భూత్పూర్, అడ్డాకల్, మూసాపేట్ మండలాల జోనల్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు, తహశీల్దార్‌లు, మండల విద్యాధికారులతో పంచాయతీ కార్యదర్శులతో వెబెక్స్ నిర్వహించి మూడో విడత ఎన్నికల నిర్వహణ పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ విడత ఎన్నికల పోలింగ్ ఈ నెల 17కు ముందు రోజు నేడు (డిసెంబర్ 16)న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్ లు పంపిణీకి క్రమ పద్ధతి లో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద జోన్ వారిగా, రూట్ వారిగా గ్రామ పంచాయతీలకు పోలింగ్ సామాగ్రి పంపిణీకి సీటింగ్ ఏర్పాట్లు, కౌంటర్లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మూడవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ బృందాలను పి.ఓ., ఓ.పి.ఓలను వార్డ్‌లకు, పోలింగ్ కేంద్రాలకు కేటాయించినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ బృందాల జాబితా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని అన్నారు. జోనల్ అధికారులు, పి.ఓ.,ఓ.పి.ఓ.లు ఉదయం 9 గంటల వరకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. ప్రత్యేకంగా హాజరు కౌంటర్‌ను ఏర్పాటు చేసి వచ్చిన పోలింగ్ సిబ్బంది యొక్క హాజరు నమోదు చేసుకోవాలని అన్నారు. మధ్యాహ్నం 12 గంటల లోగా హాజరు కాని జోనల్ అధికారులు పి.ఓ., ఓ.పిఓలు జాబితా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల దగ్గర ఏర్పాట్లు సరిగ్గా చేసుకోవాలని, చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్ పంపిణి జరగాలని, .పి.ఓ లకు బ్యాలెట్ పేపర్ల తో పాటు ఫాం 9,పోలింగ్ సామాగ్రి,బ్యాలెట్ బాక్స్ లు పంపిణీ చేయాలని అన్నారు. ఫాం 9 ప్రకారం సర్పంచ్, వార్డ్ ల వారీగా గుర్తులు,నోటా బ్యాలెట్ పేపర్లు చెక్ చేసుకోవాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ లు చేసుకుని సరిగ్గా ఉన్నాయని పి.ఓల వద్ద నుండి అక్నాలెడ్జిమెంట్ తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో వెంటనే పోలింగ్ సామాగ్రి పంపిణీ చేయాలని,పోలింగ్ సామాగ్రి జనరల్, స్పెషల్, బ్యాలెట్ బాక్స్ లు ఆలస్యం చేయకుండా ఒకే సారి పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లలో పోలింగ్ సిబ్బందికి సరి పోయే విధంగా బోజన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ సామాగ్రి పంపిణీ తరవాత మధ్యాహ్నం 1 గంటకు బస్సుల్లో జోన్ రూట్ వారిగా ఏర్పాటు చేసిన బస్‌లలో వెళ్లాలని సూచించారు. బస్‌లు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కు ఏర్పాట్లు చేయాలని అన్నారు. తహసిల్దార్ లు 100% ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తి చేసుకొని ఏ ఎ.స్.డి(ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) లిస్ట్ జీ.పి వారిగా, వార్డు వారిగా పూర్తి చేసి పి.ఓ లకు

మిగతా 2లో

ఊట్కూర్ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున

## జోరుగా ఎన్నికల ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి





**ఊట్కూర్ సూర్యన్యూస్:** మక్తల్ నియోజకవర్గం, ఊట్కూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థుల తరపున సోమవారం ఉదయం నుంచి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది. మూడో విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర క్రీడలు, పశుసంవర్ధక, మత్స్య, యువజన శాఖల మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఊట్కూర్ మండల కేంద్రంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన సర్పంచ్ అభ్యర్థి దంతన్‌పల్లి సుజాత విగ్నేశ్వర్ రెడ్డికి మద్దతుగా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంత్రి కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వేల కోట్ల రూపాయల నిధులతో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా దూసుకుపోతున్నదని తెలిపారు. మక్తల్%-%నారాయణపేట%-%కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే ఊట్కూర్ మండలం సస్యశ్యామలం అవుతుందని, దాదాపు 30 వేల ఎకరాల్లో వరి సాగు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం

మిగతా 2లో

## నా మాటలు వక్రీకరించారు

**- తప్పుడు పోస్టులు పెట్టి శునకానందం పొందుతున్న కొందరు సన్నాసులు**
**- కాంగ్రెస్ పార్టీకి పనిచేసే వాళ్లకు ప్రాధాన్యత ఇస్తాం**
**- సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు ప్రచారాన్ని ఖండించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**సూర్య,వనపర్తి ప్రతినిధి:** స్థానిక ఎన్నికల్లో ఓడిపోతున్నామన్న భయంతో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అంటూ.. ఎమ్మెల్యే పేరు చెప్పుకొని ఓట్లు అడిగేవారికి అవకాశం ఇవ్వవద్దని.. రాజకీయ వ్యభిచారం చేసే కొందరు సన్నాసులు నా మాటలను వక్రీకరించి శునకానందం పొందుతున్నారని వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి మండిపడ్డారు. సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు ప్రచారాన్ని ఎమ్మెల్యే. మేఘారెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి పనిచేసే వాళ్లకు ప్రాధాన్యత ఇస్తామని,ఎమ్మెల్యే మనిషిని అనిఅబద్ధాలు చెప్పి అవతలి వారు గెలిచివస్తే వాళ్లకు ఎలా పని

మిగతా 2లో

- కాంగ్రెస్ అభ్యర్థికి వింత అనుభవం
- విస్మయం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



### వింజమూరులో...

## వెన్నుపోటుదే విజయం

**సూర్య, మహబూబ్‌నగర్ బ్యూరో:** మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలం వింజమూరు గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నిక ఆసక్తికరంగా సాగింది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి గెలుస్తారు అని ఊరంతా భావించిన అక్కడ వెన్నుపోటుదే విజయం కావడంతో కాంగ్రెస్ అభ్యర్థికి వింత అనుభవం ఎదురైంది. రాష్ట్ర వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీకి గ్రామ పంచాయితి ఎన్నికల్లో అఖండ అధారణ లభించగా ముఖ్యమంత్రి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని వింజమూరు గ్రామంలో చేదు అనుభవం ఎదురైంది. ఇక్కడ అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులే ప్రతిపక్షాలతో చేతులు కలిపి సర్పంచ్‌ను ఓడించిన సంఘటన చర్చనీయాంశం అయ్యింది. అన్ని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందగా ఇక్కడ మాత్రం ప్రతిపక్ష అభ్యర్థి ఇండిపెండెంట్ ముసుగులో ధన ప్రవాహం పారించి అధికార పార్టీ నాయకులను తమవైపు తిప్పుకొని కాంగ్రెస్ అభ్యర్థినే ఓడించిన వ్యవహారం పార్టీ వర్గాల్లో కలకలం రేపుతుంది. మండలస్థాయి, గ్రామ స్థాయి నాయకులు కూడా ఈ వ్యవహారంలో తలా పాపం, తిలీ పిడికెడు అన్నట్లుగా తలోచెయ్యి వేసి అధికార కాంగ్రెస్ పార్టీ చెయ్యి ఇవ్వడం పట్ల మండల ప్రజలు గ్రామ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి నారాయణపేట నియోజకవర్గంలోని వింజమూరు గ్రామం మొదటి నుండి కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. ఎమ్మెల్యే చిట్టెం ఫర్నికారెడ్డి కాని, డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్‌ను కాని వింజమూరులో ప్రచారానికి రాకుండా కొన్ని శక్తులు అడ్డుకోవడం వల్ల కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి చెందారు అని పలువురు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా భరిలో నిలిచిన అభ్యరిని డమ్మీగా చేసి ప్రతిపక్ష అభ్యర్థినే ఒరిజినల్‌గా ప్రచారం చేసుకోవడం వల్ల ఇందుకు అధికారపార్టీ నేతలు కూడా అండదండాలు ఇవ్వడంతో ఇక్కడ కాంగ్రెస్ ఓటమి పాలైయిందని గ్రామస్తులు అంటున్నారు. గత టిఆర్‌యస్ 10 సంవత్సరాల పాలనలో ఎన్నో

మిగతా 2లో

## జోరుగా ఎన్నికల ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి ఓటర్లను కోరారు. అలా గెలిపిస్తే మక్తల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి బాధ్యతను తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ మద్దతుదారులైన సర్పంచులను గెలిపిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు నిర్వహిస్తున్నామని, మహిళలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మంత్రి విస్తృతంగా పర్యటించగా, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపిస్తే ఆయా గ్రామాల అభివృద్ధికి బాటలు వేసిన వారమవుతామని మంత్రి పేర్కొన్నారు. తన రాజకీయ ప్రయాణాన్ని గుర్తు చేస్తూ, మీ అందరి ఆశీర్వాదంతోనే తాను సర్పంచ్‌గా, జడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదిగానని తెలిపారు. ఎంత ఎదిగినా తాను మీలో ఒక్కడినేనని మరవవద్దన్నారు. గ్రామాల్లో ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని మంత్రి సూచించారు. మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన సర్పంచులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

## నా మాటలు వక్రీకరించారు

(మొదటిపేజీ తరువాయి)

చేయగలుగుతామని ఆరోపించారు. ఓడిపోతున్నా మన్న భయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అంటూ ఎమ్మెల్యే పేరు చెప్పుకొని ఓట్లు అడిగేవారికి అవకాశం ఇవ్వవద్దని పేర్కొన్నారు. సొంత పార్టీకి కాకుండా పక్కా పార్టీలకు ఎలా మద్దతు తెలుపుతామని,ఒక లైన్ గీసుకొని రాజకీయం చేస్తున్నామని... రాజకీయ వ్యభిచారం చేసే కొందరు సన్నాసులు నా మాటలను వక్రీకరించి శునకానందం పొందుతున్నారని వాపోయారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసే వాళ్లను నమ్మొద్దని... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు.గ్రామాల్లో ప్రజలు ఆలోచన చేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, బిఆర్ఎస్ పార్టికి బుద్ధి చెప్పాలని కోరారు.

## వింజమూరులో వెన్నుపోటుదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

అరాచకాలు, అక్రమాలకు పాల్పడిన వ్యక్తి కాంగ్రెస్ ముసుగులో ఈ సారి పంచాయితి ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థిని వెన్నుపోటు పొడిచేలా చేయడం వెనక ఎంతోమంది సహకారం ఉన్నట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వింజమూరు గ్రామంలో మొత్తం 10 వార్డులు ఉండగా ఇందులో 6 వార్డులు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓట్లు వచ్చి అభ్యర్థులు గెలుపొందారు. అయితే సర్పంచ్ విషయానికి వస్తే ఈ ఓట్లు కాంగ్రెస్‌కు కాకుండా ఎటు వెళ్ళాయి అని రాజకీయ పరిశీలకులు సందేహం వ్యక్తం చేస్తున్నాయి. వెన్నుపోటు రాజకీయాల వల్ల కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి చెందారు అని స్పష్టంగా తెలుస్తుంది. ఈ విషయంలో ఎమ్మెల్యేగాని, జిల్లా కాంగ్రెస్ నాయకులుగాని, అధిష్ఠాం గాని ఏ చర్యలు తీసుకుంటుందోగాని సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా వింజమూరు గ్రామంలో తొలిసారిగా సర్పంచ్ బరిలో దిగిన కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల్లో కొత్త అయిన వ్యక్తిగతంగా గ్రామంలో మంచి పలుకుబడి ఉండి వివాద రహితునిగా పేరు ఉన్నప్పటికిని కొన్ని రాజకీయ శక్తులు పథకం ప్రకారం ఓడించడం పట్ల గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.

## ద్వారకా నగర్ లో విజయదుంబి మోగించిన బిఆర్ఎస్ సర్పంచ్ గడ్డమీద లక్ష్మీ నాగన్న యాదవ్



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం ద్వారకా నగర్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి వెంకటేశ్వరమ్మ పై 60 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించిన లక్ష్మీ నాగన్న యాదవ్. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూ ద్వారకా నగర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తానని అన్నారు. నాకు ఇంతటి ఘనవిజయం అందించిన ద్వారకా నగర్ గ్రామ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## ఐజ మండలంలో కాంగ్రెస్‌కు మరింత బలం: సర్పంచ్ రాజీవ్ జాగిర్ధర్ కాంగ్రెస్‌లో చేరిక



**ఐజ సూర్యన్యూస్:** అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు తన బలాన్ని పెంచుకుంటోంది. తాజాగా, ఐజ మండలం, సంకపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్ అభ్యర్థి రాజీవ్ జాగిర్ధర్ నిన్న అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. విశేషం ఏమిటంటే తన ప్రత్యర్థైన కాంగ్రెస్ అభ్యర్థి సంకపురం రాముడు మరియు రాజీవ్ జాగిర్ధర్ వారం రోజులుగా ఎన్నికల బరిలో హెూరాహెూరీగా పోరాడి నిన్నటి విజయంతో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఇద్దరు ఏకమై సంకపురం రాముడు సమక్షంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాజీవ్ జాగిర్ధర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలంపూర్ మాజీ శాసనసభ్యులు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ జాగిర్ధర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అభివృద్ధి లక్ష్యంగా చేరిక ఈ సందర్భంగా రాజీవ్ జాగిర్ధర్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ నాయకత్వం, ఆయన గ్రామాలను అభివృద్ధి చేయాలనే దృక్పథం తనను ఎంతగానో ఆకర్షించాయని పేర్కొన్నారు. ఇతర సర్పంచుల మద్దతు సంకపురం సర్పంచ్ రాజీవ్ జాగిర్ధర్‌తో పాటు, ఐజ మండలంలోని నూతనంగా గెలిచిన పలువురు సర్పంచ్ అభ్యర్థులు కూడా తమ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనే విశ్వాసంతో పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగింది. ఈ చేరికలు ఐజ మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాయి. డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్త సభ్యులకు స్వాగతం పలికారు. ప్రజల విశ్వాసం తమపై ఉందని, రానున్న రోజుల్లో అలంపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

## తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**- పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అందరూ కృషి చేయాలి**

**- నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



**నవాబుపేట్ సూర్యన్యూస్:** తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి ఇందిరా దేవి నివాసంలో ఏర్పాటుచేసిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లను ఆయన అభినందించారు.నూతనంగా సర్పంచులుగా గెలుపొందిన చౌదూర్-సునీత,జంగమయ్యపల్లి-విశాల,లోకిరేవు-అనసూయ, దయాపంతులపల్లి-కమలమ్మ, కొండాపూర్-రాఘవేందర్, లింగంపల్లి-యాదగిరి,రుద్రారం-రవి, హన్మసానిపల్లి-భీమయ్య,కాకర్లపహాడ్-బాలయ్య,ఎన్మన్ గండ్ల-రంజిత్ కుమార్ గౌడ్,కొల్లూర్-సేవ్యా నాయక్, కేశవరావుపల్లి-వెంకటయ్య,మెట్టుగడ్డ తాండ-లక్ష్మణ్ నాయక్,మల్లారెడ్డి-రాములు,పల్లెగడ్డ-బాలరాజు, ధర్పల్లి-బాలకిష్టమ్మలను,మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచులు లక్ష్మణ్,శ్రీను, లలితమ్మ, బాలరాజు, పాండు, శేఖర్,అంబేద్కర్,మమతరాజు,యాదయ్య,కళావతిలను లక్ష్మారెడ్డి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, త్వరలో గ్రామాలకు మంచి రోజులు వస్తాయని,ప్రజలు అధైర్యపడొద్దని, బీుఆుర్ఎుస్ పాులునులో గ్రాుమాులునీ్న ఆర్థిక వ్యుముస్థులుుగా వర్ధిుల్లుుయుని,మనకు అన్ని కాులాులు అనుకూులయిగా ఉుయిడువని,కొున్ని సముుయాుల్లో కష్టాులు వస్తుుయని,వాుటిుకి భయపడకూడదని, కష్టాలను తట్టుకొని నిలబడాలని, బీుఆుర్ఎుస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి, నాయకులు, కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చౌదూర్ చిన్నయ్య, బాలయ్య, రాములు తదితరులను బీఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీలు అనంతయ్య, శ్రీనయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ లక్ష్మయ్య,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, శీనివాస్ పటేల్, రాజు పటేల్, కొల్లూర్ చందర్ నాయక్, రాజు, మాజీ సర్పంచులు లోకిరేవు సత్యం, రఘుగుప్త, మెండే శ్రీను, రఘు గౌడ్, ఫయాజ్, ఇర్ఫాన్,వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా రసూల్ బి గుడూషాకు జై కొట్టిన కొన్నూరు గ్రామ ప్రజలు

**- జనరల్ స్థానాని కైవసం చేసుకున్న బిసి సర్పంచ్ రసూల్ బి గుడూషా**

**- కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టిన ఫ్రెండ్స్ యువజన సంఘం బిఆర్ఎస్ సర్పంచ్ రసూల్ బి గుడూషా**



**మదనాపురం సూర్య:** మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో జనరల్ స్థానంలో స్థానిక సంస్థల పంచాయితీ ఎన్నికలలో ఉత్కంఠ పోరులో ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీసమీప అభ్యర్థిపై ఫ్రెండ్స్ యువజన సంఘం బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బీసీల ముద్దుబిడ్డ రసూల్ బి గుడూషా 7వార్డ్ లు 87 ఓట్లతో ఘనవిజయం సాధించింది. ఈ సందర్భంగా కొన్నూరు గ్రామ సర్పంచ్ రసూల్ బి గుడూషా మాట్లాడుతూ నాకు ఇంతటి అవకాశం ఇచ్చిన కొన్నూరు గ్రామ ప్రజానీకానికి నేను రుణపడి ఉంటాను మీరు నన్ను గెలిపించి నాపై బాధ్యత మరింత పెంచారు. కొన్నూరు గ్రామ అభివృద్ధికై అందరి సలహాలు సూచనలతో గ్రామ అభివృద్ధికి పాటుపడతాను నేను ఇచ్చిన ఎన్నికల హామీలు కొన్నూరు గ్రామంలో ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు ఇస్తానని చెప్పాను కచ్చితంగా చేసి తీరుతాను అదేవిధంగా రైల్వే ట్రాక్ అవుతల ఫిల్టర్ వాటర్ తాగునీటి సమస్యను పరిష్కరిస్తాను. కొన్నూరు గ్రామ యువకులకు వ్యాయామశాల ,గ్రంథాలయం ఏర్పాటు చేస్తాను. నా కొన్నూరు ఆడపడుచులకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాను ఇంతటి ఘనవిజయం అందించిన నాకోసం కష్టపడ్డా ప్రతి ఒక్క యువజన సంఘం మిత్రులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గ్రామ పెద్దలకు,ఆడపడుచులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి : ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**అడ్డాకుల, సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా బలపరిచిన వారిని ఎన్నుకోవాలని దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం అడ్డాకుల మండల పరిధిలోని రాచాల, మండల కేంద్రంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను పల్లెల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులు ఇంకా ఎక్కువ తీసుకువెళ్లగలరని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మంచి సంధానకర్తలుగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ బల పరిచిన వారిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా బీ ఆర్ఎస్ అభ్యర్థి తిరుపతిరెడ్డికి మద్దతుగా మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమంకు తగుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది బసకు తగిన విధంగా పోలింగ్ కేంద్రాల్లో పారిశుధ్యం,టాయిలెట్‌లు శుభ్రంగా ఉండేలా పంచాయతీ కార్యదర్శి లు ఏర్పాట్లు చేయాలని అన్నారు.పోలింగ్ శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కౌంటింగ్ కు అనువైన విశాలమైన గదిని ఏర్పాట్లు చేయాలని, స్పేస్ మనుదరించి కౌంటింగ్‌కు అవసరమైన టేబుల్స్ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కౌంటింగ్ గదిలో వెలుతురు ఉండాలని,టేబుల్స్ మధ్య కూడా గ్యాప్ ఉండాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ననుసరించి వీడియోగ్రఫీ రికార్డ్ చేయాలని అన్నారు. పోలింగ్ అయిపోగానే...రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్తగా జరగాలని, వేగవంతంగా జరిగేందుకు అవసరమగు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. పోల్ అయిన ఓటింగ్ శాతం కచ్చితంగా ప్రతి రెండు గంటలకు (9, 11, 1.00) ఎన్నికల అధికారులకు అందించాలని అన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అవగానే ఎన్నికల ఫలితాలను ఆర్.ఓ, తహసిల్దార్లు, జిల్లా అధికారులకు పంపాలని, అబ్జర్వర్ అనుమతితో ఫలితాలు ప్రకటించాలని అన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్పెషల్ అధికారులు సమన్వయముగా పని చేసి పోలింగ్ ప్రశాంత వాతావరణం లో జరిగేలా కృషి చేయాలన్నారు. ఒక్కొక్క మండలంకు ఒక జిల్లా అధికారిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లలో ఏర్పాట్లు పర్యవేక్షణకు నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి సి.ఈ.ఓ, ఇంచార్జి డి.పి. ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, ట్రైనీ డి.పి.ఓ, నిఖిల,నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**పదర, సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లాస్ మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అంతకంటే ముందు విద్యార్థులకు వాలీబాల్, స్లిపింగ్, రన్నింగ్, డ్రాయింగ్, మ్యూజికల్ చైర్, తదితర ఆటల పోటీలను నిర్వహించారు. వాల్బాల్ టీంలో మొదటి బహుమతి పద్మా టీం. షిప్పింగ్ లో మొదటి బహుమతి మాధవి. డ్రాయింగులో మొదటి బహుమతి నిఖిల్. రన్నింగ్లో నేహా మ్యాజిక్ చైర్లో మొదటి బహుమతి అను బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా క్లాస్ మెంట్ క్లబ్ ఉమ్మడి మండల అధ్యక్షులు కాంసెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి క్లాస్ మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్ఎస్సి విద్యార్థులకు కూడా స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామని ఆయన తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం క్లాస్ మెంట్ క్లబ్ ముందు వరసలో ఉంటుందని శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చిబాబు. పి ఈ టి. ఆంజనేయులు. ఉపాధ్యాయులు గోపాల్. క్లాస్ మెంట్ క్లబ్ సభ్యులు హరీష్ గౌడ్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పడంపల్లి సర్పంచ్‌గాడి సుచరితమ్మ గెలుపు



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం తిప్పడం పల్లి గ్రామ సర్పంచ్ గా దిండి సుచిత్రమ్మ గెలుపొందినది. సమీప అభ్యర్థి నాగరాణిపై 226 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఆడబిడ్డ వివాహానికి నా తరపున నుండి 10,116 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు .హై స్కూల్ పాఠశాలలో అదనపు గదులు నిర్మిస్తామని, నీ టి సదుపాయాలు, వాగు నీటి పైన ఆధారపడకుండా గ్రామంలోని పలుచోట్ల బోర్లు వేయించి, వాటిని వాటర్ ట్యాంకులకు కరెక్ట్ చేసే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. అవసరమైన ప్రాంతంలో గ్రామస్తుల కోసం నీటి ట్యాంకులు నిర్మిస్తామని అన్నారు. గ్రామంలోని మురుగు కాలువల సమస్యలను పరిష్కరించి అవసరమైన చోట కొత్త కాలువలు నిర్మిస్తామని రోడ్డు మరియు మౌనిక వసతుల విషయంలో రోడ్డు లేని ప్రతి వీధికి ప్రభుత్వ సహకారంతో సిమెంటు రోడ్డు వేస్తామని తెలిపారు. గ్రామ శివారు నుండి శ్రీరాంనగర్ రైల్వే స్టేషన్ వరకు రోడ్డు నిర్మాణం ప్రభుత్వ సహాయంతో పూర్తి చేస్తామని తెలిపారు. తిప్పడంపల్లి వీర రాఘవపురం మధ్య రహదారిని అభివృద్ధి చేసి రైతులకు మేలు కల్పిస్తామని అన్నారు .గ్రామంలోని ప్రతి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## దేవరపల్లి సర్పంచ్‌గా వెంకటేశ్వరమ్మ గెలుపు



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం దేవర పల్లి గ్రామ సర్పంచ్ గా వెంకటేశ్వరమ్మ సతీష్ గెలుపొందారు. సమీప ప్రత్యర్థి పై 557 ఓట్లతో గెలుపొందారు. గెలుపుకు సహకరించిన గ్రామస్తులకు ఆమె అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని వెంకటేశ్వరమ్మ తెలిపారు. సర్పంచ గెలుపుపై గ్రామ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## రేచింతల గ్రామ సర్పంచ్ గా ప్రశాంతి కిరణ్ విజయం





**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం రేచింతల గ్రామ సర్పంచ్ గా ప్రశాంతి కిరణ్ గెలుపొందారు. సమీప ప్రత్యర్థి కోళ్ల, చెన్నమ్మ కిష్టన్నపై 105 ఓట్లతో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయమని ,గ్రామం నుండి గుడిమల శివాలయం వరకు రోడ్డు, సర్పంచ్ వేతనం నుండి 6 నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపులో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం,గుడి గోపురం ఏర్పాటు, పాఠశాల బిల్డింగ్, పెద్ద, కాల్వ లైనింగ్, ఆర్వో ప్లాంట్ ,గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. గెలుపుకు కృషి చేసిన గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.

## మూడో విడత పోలింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**పెబ్బేరు సూర్య న్యూస్ :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు, ఈనెల 17వ తేదీన పెబ్బేరు, మండలంలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పెబ్బేరు మండలాల్లో పర్యటించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేటప్పుడు బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు. పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు అన్ని ఉన్నాయో లేదో చెక్ చేసిన తర్వాతే సిబ్బందికి పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్ బయట అతికించే ఫారం 9 వివరాలు సక్రమంగా రాసి అతికించాలన్నారు. ఈ రెండు విషయాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఏమైనా పొరపాట్లు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాగ్రత్తగా పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులని అడిగి నివృత్తి చేసుకోవాలని, అంతేగాని పొరపాట్లకు మాత్రం తావు ఇవ్వొద్దని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించే సమయంలో అభ్యర్థిని లేదా వారి ఏజెంట్ను మాత్రమే అనుమతించాలని, వారితో ఎలాంటి మొబైల్ ఫోన్ ను అనుమతించడానికి వీల్లేదని తెలియజేశారు.

**పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ స్థలాల పరిశీలన :** పెబ్బేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణల్లో మంగళవారం పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు చేయనున్న ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి గందరగోళం లేకుండా పోలింగ్ సామాగ్రి పంపిణీకి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బృందాలు, గ్రామ పంచాయతీల వివరాలతో రూట్ల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా టెంట్లు, భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిగంట కల్లా సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు బయలు దేరి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మూడో విడతలో పోలింగ్ జరగనున్న ఐదు మండలాల్లో డిసెంబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎలాంటి ప్రచారం కానీ, ఓటర్ స్లిప్పుల పంపిణీ కానీ చేయడం జరగవద్దన్నారు. ఈ రెండు రోజుల్లో మద్యం, ధన ప్రభావం కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పరిశీలన :** పెబ్బేర్ మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ పూర్తిగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీ, (వోటర్ ఐడీ) లేదా మరో గుర్తింపు కార్డు జిరాక్స్ తనిఖీ చేయాలన్నారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్ట్లో నమోదు చేయాలని సూచించారు ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు తాసిల్దార్ మురళి గౌడ్. ఎంపీడీఓ వెంకటేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి శోభాయాత్ర



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో సోమవారం అయ్యప్ప స్వామి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి శోభాయాత్ర మహోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులతో పట్టణంఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ సీతారామస్వామి దేవస్థానం నుండి కలశం, అయ్యప్ప స్వామి విగ్రహం, తిరు ఆభరణాలతో భవ్యమైన అయ్యప్ప శోభాయాత్రను నాగర్ కర్నూల్ శ్రీశ్రీశ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నిర్వహించారు. ఈ శోభాయాత్ర పట్టణంలోని ప్రధాన రహదారులు, పురవీధుల గుండా మేళ తాళాలు, డప్పుల నాదాలు, మంగళ వాయిద్యాల మధ్య అత్యంత వైభవంగా సాగింది. అయ్యప్ప స్వాములు “స్వామియే శరణం అయ్యప్ప” అనే నినాదాలతో భజనలు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంలో పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు నలుపు దుస్తులు ధరించి, మాలధారణతో అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. పట్టణ ప్రజలు రహదారుల ఇరువైపులా నిలబడి శోభాయాత్రను దర్శించి స్వామివారి కృపను కోరుకున్నారు. ఈ శోభాయాత్ర శ్రీ శ్రీ శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు కొనసాగింది. అక్కడ ప్రత్యేక పూజలు, ఆరాధనలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాతగా ఆకుతోట రాజు గురు స్వామి ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పసుపుల సుందర్ గురు స్వామి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కానాపురం ప్రవీణ్, ఆలయ కమిటీ కోశాధికారులు సునిగిరి సురేష్, మలిపెద్ది చంద్రశేఖర్,ఆలయ ప్రధాన అర్చకులు విజయ్‌కుమార్ శాస్త్రి, గురుస్వాములు బుక్క వెంకట లక్ష్మణ్, కానాపురం ప్రదీప్,కె తిరుపతయ్య, సుదర్శనాచారి జగన్ మోహన్, శివకుమార్, సుదర్శన్, పరమేశ్వర్, అనిల్, రవికుమార్, సుధాకర్ సునీల్ తదితరులు, కన్నె స్వాములు, మహిళా భక్తులు, యువత పెద్దసంఖ్యలో పాల్గొని అయ్యప్ప మహోత్సవాలను విజయవంతం చేశారు. భక్తుల క్రమశిక్షణ, సహకారంతో శోభాయాత్ర శాంతియుతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

## పెబ్బేరులో అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవం

**- 18 మంది కన్నె స్వాములుతో శబరి యాత్ర**



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమ మహోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తుల మధ్య స్వాముల శరణు ఘోషతో ఆలయంలో అయ్యప్ప నామస్మరణం మారిమోగింది. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో బాలవర్ధన్, దామోదర్ గురుసామిల ఆధ్వర్యంలో 36 మంది అయ్యప్ప స్వాములు (41రోజులు) మండల కాలం పాటు దీక్ష పూర్తి చేసుకొని శబరిమలైకి ఇరుముడితో బయలుదేరారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో అయ్యప్ప స్వాములకు,భక్తులకు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతి అయిన “కన్నె స్వాములను” 18 మంది స్వాములను వనయాత్ర తీసుకెళుతున్నట్లు గురుస్వాములు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- పాస్టర్లకు క్రిస్మస్ గిఫ్టులు అందజేత**



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని సోమవారం చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఫీల్డ్ సెక్రెటరీ జి జి పౌల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక సంఘ పాస్టర్ రెవ. గిద్యోన్ రెవ. జిపి .విక్టర్ పాల్ పాస్టర్ సంఘ చైర్మన్ రేవ జి మోషే రేవ జయన్న పాస్టర్ ఫీల్డ్ చైర్మన్ రెవ. ఎస్ బి జోసెఫ్ పాస్టర్ సమక్షంలో క్రిస్మస్ కేకు కట్ చేసి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన 50 మంది పాస్టర్లకు క్రిస్మస్ గిఫ్టులను జి జి పాల్ చేతుల మీదుగా వారికి అందజేశారు క్రిస్మస్ వేడుకలను ఉద్దేశించి రెవ జీపీ విక్టర్ పాల్ పాస్టర్ పాపులను రక్షించడానికి క్రీస్తు యేసు ఈ లోకానికి వచ్చాడని ఏసుక్రీస్తు జననం ఒక నక్షత్రముగా ఆయన వెలుగు అయి ఉన్నాడని మన జీవితాలలో వెలుగును ప్రకాశించేందుకుతఈ లోకానికి వచ్చాడని ఆయన సందేశము ను అందించారు అనంతరం నూతనముగా ఎన్నికైన వార్డు సభ్యులు ఒకటో వార్డు యాకోబు 12వ వార్డు ఎస్ శేఖర్ 14 వ వార్డు జి సవరమ్మ లను వారి కుటుంబ సభ్యులు శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వజీర్ బాబు మహమూద్ జహంగీర్ ఎంకే విజయ్ కుమార్ ఎల్ఎం సాలోమోన్ పాల్గొన్నారు.

## ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి

### - గంగాధర్ పల్లిని ఆదర్శ గ్రామంగా మారుస్తా
### - సర్పంచ్ అభ్యర్థి చిల్ల వెంకటేష్



**బాలానగర్ సూర్య :** మీ అమూల్యమైన ఓటు ఫుట్ బాల్ గుర్తు పై వేసి నన్ను ఆశీర్వదించి అవకాశం ఇస్తే గంగాధర్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపించి ఆదర్శ గ్రామంగా మారుస్తానని సర్పంచ్ అభ్యర్థి చిల్ల వెంకటేష్ కోరారు. సోమవారం బాలానగర్ మండలంలోని గంగాధర్ పల్లి కుంటలోపు తండాలో ప్రజలతో కలసి ర్యాలీగా తరలివచ్చి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్ల వెంకటేష్ మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చి ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపిస్తే గంగాధర్ పల్లి గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటు వీధి దీపాల ఏర్పాటు, అండర్ డ్రైనేజీ, దేవాలయాల అభివృద్ధి, అంగన్వాడి, పాఠశాలల బలోపేతం తో పాటు కుంటలోపు తండాలో ఇతర మౌలిక వసతులు కల్పించి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని కావున ఓటర్ దేవుళ్లు ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చిల్ల వెంకటేష్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### - కొత్త చెరువు తాండ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి కాట్రావత్ దేవి



**లింగాల, సూర్య న్యూస్:** సర్పంచ్‌గా గెలిపిస్తే కొత్తచెరువు తాండ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాట్రావత్ దేవి అన్నారు. సోమ వారం ప్రచారం చివరి రోజున కొత్తచెరువు తండాలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి తనకు గెలిపిస్తే గ్రామంలో చేయబోయే పనులను వివరిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామంలో సిసి రోడ్లు,వీధి దీపాలు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు తాగు నీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా దృష్టిస్తారిస్తానని అన్నారు. తన ప్యానల్ వార్డు సభ్యులను గెలిపించాని అన్నారు. సర్పంచ్‌గా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### బాకారం గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థి డోరెడ్ల రాములు



**లింగాల, సూర్య న్యూస్:** ఒక్కసారి సర్పంచ్ అవకాశం ఇవ్వండి బాకారం గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తూ బాకారం గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థి డోరెడ్ల రాములు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరి సహకారంతో సామాజిక దృక్పతంతో పనిచేస్తూ బాకారం గ్రామపంచాయ తీలోని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. ప్రజలందరి సహకారాన్ని తీసుకొని బిజెపి బలపర్చిన తనతో పాటు వార్డు సభ్యులకు గెలిపిస్తే బాకారం గ్రామపంచాయతీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని అన్నారు. ప్రజలు తనకు అవకాశం కల్పించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆదారించాలని అభ్యర్థించారు.

## గ్రామ అభివృద్ధికి పాటు పడతాను

### - బాకారం గ్రామ బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి దాసరి శ్రీను



**లింగాల, సూర్య న్యూస్:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బాకారం గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దాసరి శ్రీను అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తానని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్థానని అన్నారు సర్పంచ్ గా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అన్నారు. గ్రామంలో అంతర్గత రహదారులను సిసిలుగా మార్చడంతో పాటు డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని అన్నారు.కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే ఎన్నో ఏళ్లుగా సమస్యలతో ఉన్న గ్రామాన్ని ప్రజల సహకారంతో అంచలంచలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. అదేవిదంగా బిఆర్ఎస్ బలపరిచిన వార్డు సభ్యులను గెలిపించాలని అభ్యర్థించారు.

## హన్వాడ మండలంలో ప్రజాస్వామ్య విజయం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**పాలమూరు సూర్య న్యూస్:** స్థానిక పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని సొంతం చేసుకుని విజయాన్ని అందుకున్న హన్వాడ మండలంలోని నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులకు క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలిచ్చిన అధికారం బాధ్యతతో కూడుకున్నదని గుర్తు చేశారు. గ్రామాల్లో శాంతి, సమైక్యత, పరస్పర గౌరవం నెలకొల్పుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని గ్రామాలను ఆదర్శవంతమైన అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా నిజమైన లబ్ధిదారుల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నారు. అందుకోసం ప్రజాప్రతినిధులు నేరుగా లబ్ధిదారులతో మాట్లాడి, వారి అవసరాలు తెలుసుకొని, అర్హులకు పథకాల ఫలాలు అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలలపై ప్రత్యేక దృష్టి అవసరమని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్.పీ. వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మీడియా ఇన్‌చార్జీ సీజే బెనహర్ పాల్గొన్నారు.

## ఒకసారి అవకాశం ఇవ్వండి..మీ సేవకురాలిగా పని చేస్తా...!

### - మేడిగడ్డ తండా గ్రామ పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా
### - సర్పంచ్ అభ్యర్థి పాత్లవత్ ధర్మీ లస్కర్ నాయక్



**బాలానగర్ సూర్య :** మీ ప్రేమ అభిమానాలతో ఆదరించి కత్తెర గుర్తుపై ఓటేసి సర్పంచ్‌గా గెలిపిస్తే మీ సేవకూరాలిగా పనీ చేస్తానని మేడిగడ్డ తండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ధర్మీ లస్కర్ నాయక్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మేడిగడ్డ తండాలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ధర్మి లస్కర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామంలో నీటి కొరత లేకుండా చూస్తానని గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు, దేవాలయాల అభివృద్ధి, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాత్లవత్ ధర్మి లస్కర్ నాయక్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్, రాంజీ నాయక్, పెంట్య నాయక్, గ్రామ పెద్దలు మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి..మీ సేవకురాలిగా పని చేస్తా...!

### - సూరారం గ్రామపంచాయతీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతా
### - సర్పంచ్ అభ్యర్థి బుర్ర యాదమ్మ పాండయ్య గౌడ్



**బాలానగర్ సూర్య :** మీ ప్రేమ అభిమానాలతో ఆదరించి కత్తెర గుర్తుపై ఓటేసి సర్పంచ్‌గా గెలిపిస్తే మీ సేవకూరాలిగా పనీ చేస్తానని సూరారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బుర్ర యాదమ్మ పాండయ్య గౌడ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సూరారం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర యాదమ్మ పాండయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. గ్రామంలో నాగుల దగ్గరికి నా సొంత భూమి రెండు గంటలు ఇచ్చి రోడ్డు వేయిస్తానని గుడి నిర్మాణం చేస్తానని పెళ్లి చేసుకునే వారికి ఆర్థిక సహాయం అందిస్తానని గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని గ్రామంలో నీటి కొరత లేకుండా చూస్తానని గ్రామంలో ఇంటి పన్ను రద్దు చేయిస్తానని కొత్త సూరారం లో బస్టాండు ఏర్పాటు చేయిస్తానని సూరారం నుండి కుంటలోపు తండా మరియు గిరాయి గుట్ట తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని ముదిరాజ్ ఎస్సీ శివాజీ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కొరకు కృషి చేస్తానని అంబేద్కర్ విగ్రహము శివాజీ విగ్రహం ఏర్పాటు చేయిస్తానని అంగన్వాడి భవన నిర్మాణానికి కృషి చేస్తానని ప్రభుత్వ పాఠశాల కొత్త భవన నిర్మాణానికి కృషి చేస్తానని సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు, దేవాలయాల అభివృద్ధి, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుర్ర యాదమ్మ పాండయ్య గౌడ్ ఓటర్లను కోరారు.

## నిజాయితీగా నిస్వార్థంతో గ్రామ పురోభివృద్ధికి పనిచేస్తా

### - శాయిన్ పేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కాట్రాజు మంగమ్మ



**లింగాల, సూర్య న్యూస్:** ప్రజలు సర్పంచ్‌గా అవకాశం ఇస్తే అందరికీ ఆమోదకరమైన పాలనను అందిస్తూ నిజాయితీగా నిస్వార్థంతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామ పురోభివృద్ధికి పాటుపడుతనని శాయిన్ పేట కాంగ్రెస్ ప్రత్తిపాధించిన సర్పంచ్ అభ్యర్థి మాజీ ఎంపిటీసి కాట్రాజు మంగమ్మ పేర్కొంటూ సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారన్ని సాగించారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజపాలన సాగుతున్నందున సర్పంచ్ గా కాంగ్రెస్ బలపర్చిన తనను గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ద్వారా అధిక నిధులు గ్రామానికి మంజూరు చేయించి అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు.తాను ఎంపిటీసిగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచానని గుర్తు చేశారు. తన భర్త మాజీ ఎంపిటిసి లింగస్వామి కూడా ప్రజల మధ్యన ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై శ్రామిస్తూ ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించకుండా తన రాజకీయ పరిపాలన అనుభవంతో ప్రణాళిక బద్దంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ బలపర్చిన వార్డు సభ్యులతో గెలిపించాలని కోరారు. సర్పంచ్‌గా తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్‌గా అవకాశం ఇచ్చి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. అదేవిధంగా తనతో పాటు తనప్యానల్‌లోని వార్డు సభ్యులను గెలిపించాలని అభ్యర్థించారు.

## చందాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మమ్మ ముమ్మర ప్రచారం





**అచ్చంపేట సూర్యన్యూస్:** మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నామని లక్ష్మమ్మ సోమవారం తన మద్దతుదారులతో కలిసి భారీ ఊరేగింపు నిర్వహించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అధికారంలో ఉన్నకాంగ్రెస్ పార్టీ టిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని గతంలో ఎన్నికైన అభ్యర్థులు గ్రామాన్ని సర్వనాశనం చేశారని ఆమె విమర్శించారు ఈ నెల 17న జరిగే గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పించి గ్రామంలో ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల ను కల్పించే బాధ్యత తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో నిర్మాణం చేపడతానని, ఏసమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇస్తూ ప్రచార నిర్వహించారు.

## గ్రామ సమాగ్రాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

### - బాకారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాత్కా సాయిబాబు



**లింగాల, సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో విద్యావంతుడైన తనను సర్పంచ్ గెలిపిస్తే బాకారం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రజలకు మంచి పాలన అందించి ఆదర్శ గ్రామాంగా తీర్చి దిద్దుతానని బాకారం కాంగ్రెస్ సర్పంచ్ బాత్కా సాయిబాబు అన్నారు. సోమవారం బాకారం గ్రామంలో కాంగ్రెస్ ప్రతిపాదించిన వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారన్ని చేస్తూ గెలిస్తే అమలు చేయబోయే పనుల గూర్చి వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకొని వచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి వార్డులో సిసిరోడ్లు, మురుగు నీరు రోడ్ల మీద పరకుండా డ్రైనేజీల నిర్మాణంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి ఎల్లవేళల పాటుపడుతానని అన్నారు. పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్తోనే అన్నీ విధాలుగా అభివృద్ధి సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రాతిపధించిన తనతో పాటు వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - రాయవరం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి పబ్బతి శ్రీనుయాదవ్



**లింగాల, సూర్య న్యూస్:** ఒక్కసారి సర్పంచ్ అవకాశం ఇవ్వండి రాయవరం గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తూ ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన సోమవారం రాయవరం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరి సహకారంతో సామాజిక దృక్పతంతో పనిచేస్తూ రాయవరం గ్రామపంచాయతీలోని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. ప్రజలందరి సహకారాన్ని తీసుకొని బిఆర్ఎస్ బలపర్చిన తనతో పాటు వార్డు సభ్యులకు గెలిపిస్తే రాయవరం గ్రామపంచాయతీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని అన్నారు. ప్రజలు తనకు అవకాశం కల్పించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆదారించాలని, అదేవిధంగా బిఆర్ఎస్ బలపర్చిన వార్డు సభ్యులను కూడా గెలిపించాలని అభ్యర్థించారు. అందరి సహకారంతో సామాజిక దృక్పతంతో పనిచేస్తూ రాయవరం గ్రామపంచాయతీలోని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. ప్రజలందరి సహకారాన్ని తీసుకొని బిఆర్ఎస్ బలపర్చిన తనతో పాటు వార్డు సభ్యులకు గెలిపిస్తే రాయవరం గ్రామపంచాయతీని అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానని అన్నారు. ప్రజలు తనకు అవకాశం కల్పించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆదారించాలని, అదేవిధంగా బిఆర్ఎస్ బలపర్చిన వార్డు సభ్యులను కూడా గెలిపించాలని అభ్యర్థించారు.

# అందరికి ఆమోదయోగ్యమైన పాలన అందిస్తా

### - సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి కంప మంగబాయి



**లింగాల, సూర్యన్యూస్:** 30ఏళ్లుగా రాజకీయ అనుభవంతో ఎన్నో అపజయాలు చేకూర్చిన స్థానికంగా ఉంటూ ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా ప్రతినిధిగా లేకున్నా సామాజిక సేవా దృక్పథంతో లింగాల గ్రామ పురోభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ వచ్చానని, ఒక అవకాశం వచ్చిందని బిఆర్ఎస్ బలపర్చిన కంప మంగబాయి ని సర్పంచ్ గా గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని తన భార్య తరపున బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కెటి తిరుపతయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన సోమవారం మాజీ జడ్పిటిసి మాకం తిర్పతయ్య, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య ఆధ్వర్యంలో తన భార్య కంప మంగబాయి తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నిజాయితీగల పాలన రావాలంటే నా సతీమణి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కంప మంగాబాయి ను ఆశీర్వదించి ఆదరిస్తూ సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరారు. ప్రజలు సర్పంచ్ గా అవకాశం ఇస్తే అందరికీ ఆమోదకరమైన పాలనను అందిస్తానని, ఒక్క సారి సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని గ్రామంలో ఇంటింటి ప్రచారన్ని నిర్వహించి బ్యాట్ గుర్తు కు ఓటు వేయాలని సర్పంచ్ అభ్యర్థి కంప మంగబాయి వేడుకున్నారు. తన భర్త కేటి తిరుపతయ్య స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని లింగాలలో గల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని తనకు అవకాశం ఇస్తే అందరి సహకారంతో మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి తన లక్ష్యం అని అన్నారు. విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యతనిస్తూ నిరుపేద పిల్లల ఉన్నత విద్యకు చేయూత అందిస్తానని అన్నారు. గ్రామంలో ప్రధానంగా పారిశుద్ధ్యం,వీధి దీపాలు, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి తోడ్పాటు అందిస్తానని అన్నారు. మురుగునీరు రోడ్లపై పారకుండా అండర్ డ్రైనేజీ ని ఏర్పాటు చేస్తానని, అంతర్గత రోడ్లను సీసీలుగా మార్చుతానని పేర్కొన్నారు. గ్రామ ప్రధాన కూడళ్లలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చి గెలిపిస్తే అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించకుండా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్థానని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ గా తనను గెలిపించడంతో పాటు తన ప్యానల్ వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. సర్పంచ్ గా తనకు కేటాయించి న బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా అవకాశం ఇస్తే నిజాయితీతో నిస్వార్థంగా పనిచేసి గ్రామ పురోభివృద్ధికి పాటు పడతానని అభ్యర్థించారు.

# ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి

### - గ్రామ పెద్దల సహకారంతో జాలుగడ్డ తండాను ఆదర్శ గ్రామంగా మారుస్తా

### - సర్పంచ్ అభ్యర్థి పాత్లావత్ సుభాష్ నాయక్



**బాలానగర్ సూర్య :** ఆశీర్వదించి మీ ప్రేమ అభిమానాలతో కత్తెర గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే మీ సేవకుడిగా పనీ చేస్తానని జాలుగడ్డ తండా సర్పంచ్ అభ్యర్థి పాత్లావత్ సుభాష్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జాలుగడ్డ తండా, కామ్లాయ కుంట, రూప్లా నాయక్ తండా, పలుగుల గడ్డ తండాలలో ప్రచారం నిర్వహించారు. సుభాష్ నాయక్ మాట్లాడుతూ జాలుగడ్డ తండా పెద్దల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూకత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఒకసారి సర్పంచ్గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. తండాలలో సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్నిఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున ఓటర్లందరూ ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపైవేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సుభాష్నాయక్ ఓటర్లను కోరారు.

# బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి .. మీ సేవకుడిగా పని చేస్తా...!

### - గంగాధర్ పల్లి సర్పంచ్ అభ్యర్థి చిల్ల తిరుపతయ్య (శ్రీనివాస్)



**బాలానగర్ సూర్య :** నన్ను ఆదరించి బ్యాట్ గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే సేవకుడిగా పనీ చేస్తానని గంగాధర్ పల్లి సర్పంచ్ అభ్యర్థి చిల్ల తిరుపతయ్య (శ్రీనివాస్ ) తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గంగాధర్ పల్లి గ్రామం కుంటలోపు తండాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్ల తిరుపతయ్య శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతానని ప్రతి ఒక్కరూ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఒకసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. ప్రతి ఇంటి ఆడబిడ్డ పెళ్లి కానుక ఇస్తానని ప్రతి ఆడబిడ్డ ప్రసవానికి ఆర్థిక సహాయం అందిస్తానని ప్రతి వాడులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కాపాడుతానని గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా చూసేందుకు కృషి చేస్తానని గెలిచిన మరుసటిరోజే కుంటలోపు తండాలో బోరు వేయిస్తానని కుంటలోపు తాండ దేవాలయం నుండి తండ వరకు సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తానని అలాగే దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తానని గంగాధర్ పల్లి గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని మానసిక ఉల్లాసం కోసం క్రీడాకారులకు ప్రోత్సహిస్తానని సీసీ రోడ్ల నిర్మాణం వీది దీపాల ఏర్పాటు అండర్ డ్రైనేజీ రోడ్ల ఏర్పాటు, పాఠశాల, అంగన్వాడీల బలోపేతంతో పాటు గ్రామంలో ఇతర మౌలిక వసతులను కల్పించి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కావున మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చిల్ల తిరుపతయ్య ఓటర్లను కోరారు.

# యువకుడిగా మీ ముందుకు వచ్చా... ఆశీర్వదించండి

### - గెలిపిస్తే బూడిదపాడు గ్రామ అభివృద్ధికి సైనికుడిలా పని చేస్తా

### - బ్యాటు గుర్తుపై ఓటెయ్యండి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** చదువుకున్న యువకుడిగా ముందుకు వచ్చానని, తనను గెలిపిస్తే బూడిదపాడు గ్రామ అభివృద్ధికి సైనికుడిలా పనిచేస్తానని పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామపంచాయతీ స్వతంత్ర అభ్యర్థి గూడెం విజయ్ కుమార్ అన్నారు. సోమవారం బ్యాటు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని, ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ,వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని, అర్హులకు పింఛన్లు, హమాలీలకు ఇన్సూరెన్స్, రైతుల పంటకు గిట్టుబాటు ధర, అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే,వాల్మీకి మహర్షి విగ్రహాల ఏర్పాటు, లైబ్రరీతో పాటు మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం పనిచేయాలని లక్ష్యంతో ముందుకు వచ్చానని ,బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయండి.. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ, తేదీ వరకు జరుగనున్న సిఐటియు అఖిలభారత మహాసభలు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సిఐటియు కల్వకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరణ సిఐటియు మండల కార్యదర్శి ఎన్. బాలయ్య ఎగురవేశారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నూతనంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి దేశవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తున్నారని వాటిని కార్మిక వర్గం అంతా కలిసికట్టుగా లేబర్ కోడులు రద్దు అయ్యే వరకు పోరాడాలని తెలిపారు, విశాఖపట్నంలో జరిగే జాతీయ మహాసభలలో కార్మికులంతా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, వెంకటేష్, కృష్ణ, నరేష్, బీరయ్య ,సందీప్ ,చారి, పాష కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి. పరశురాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు కేంద్ర కమిటీ పిలుపుమేరకు వాడవాడలా జెండా ఆవిష్కరణలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో సిఐటియు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిపొదిల రామయ్య మాట్లాడుతూ సెంటర్‌ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు అఖిలభారత మహాసభలు నాలుగు రోజులపాటు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు జెండాలను ఎగురవేయడం జరిగింది అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కూడా జెండా ఎగరవేసిన అనంతరం పొదిల రామయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే మూడేళ్ల కాలంలో చేయవలసిన పోరాటాల గురించి కర్తవ్యాల గురించి ఈ అఖిలభారత మహాసభల్లో చర్చిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కురుమూర్తి లక్ష్మయ్య సురేందర్ మహేష్ శేఖర్ రాముడు బాలరాజు రమేష్ సిరాజ్ శ్రీను యాదయ్య వెంకటేష్ మహేష్ పాల్గొన్నారు.

## 36 మంది ఇరుముడి కట్టుకున్న స్వాములు విరాళం ఆలయ అభివృద్ధికి 11,116 రూపాయలు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం 36 మంది అయ్యప్ప స్వామి ఇరుముడి కట్టుకున్న స్వాములు. అందరూ కలిసి అయ్యప్ప ఆలయానికి 11.116 రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి మరియు ఇరుముడి కార్యక్రమానికి వివిధ సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అయ్యప్ప స్వామి కృపాకటాక్ష ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అయ్యప్ప ఆలయం అభివృద్ధిలో ఉంది కాబట్టి ఇంకా దాతలు ముందుకు వచ్చి దాతలుగా సహకరించగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## పాత్లవాత్ రాములు నాయక్ కుటుంబానికి 25.000రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కొన్నూరు తండావాసులు



**మదనాపురం సూర్య:** మదనపురం మండలం కొన్నూరు తండా కు చెందిన పాత్లవాత్ రాములు నాయక్ గత కొన్ని నెలలక్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. రాములు కుటుంబానికి మేమున్నామంటూ ధైర్యం భరోసా ఇచ్చి రూపాయలు 25000 ఆర్థిక సహాయం చేసిన కొన్నూరు తండావాసులు పాత్లవాత్ రాములు నాయక్ కుటుంబానికి ఏ ఆపద వచ్చినా మేము అండగా ఉంటాము అని కొన్నూరు తండా ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో కొన్నూరు తండా వాసులు పాల్గొన్నారు.

## మూడో విడత ఎన్నికలపై కట్టుదిట్టమైన పోలీస్ నిఘా..



- "శ్రీరంగాపూర్ పరిధిలో 70 మంది పోలీస్ ఫోర్స్‌తో భద్రతా కవచం"
- "ఎస్సై హిమబిందు ప్రత్యేక పర్యవేక్షణలో ఎన్నికల బందోబస్తు"

**శ్రీరంగాపూర్, సూర్య న్యూస్:** శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడో విడత ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో 60 నుంచి 70 మంది పోలీస్ సిబ్బందితో బలమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గట్టి నిఘా కొనసాగుతోంది. శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఆమెతో పాటు మరో ఐదుగురు వనపర్తి, పెద్దమందడి నుండి ఎస్సైలు, ఒక ఆర్ఐ కలిసి డీఎస్పీ ఆదేశాల మేరకు బందోబస్తును పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఓటింగ్ జరుగుతున్న ప్రాంతాల్లో కనీసం 100 నుంచి 200 మీటర్ల వరకు 'డెడ్‌లైన్' అమలు చేస్తూ, పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓటర్లకు ఎలాంటి భయాందోళనలు కలగకుండా శాంతిభద్రతలు కాపాడడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి, ప్రజాస్వామ్య పండుగను ప్రశాంతంగా జరుపుకునేలా తోడ్పడాలని కోరారు. మూడో విడత ఎన్నికల నేపథ్యంలో శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గట్టి నిఘా, బలమైన బందోబస్తుతో భద్రతా చర్యలు కొనసాగుతున్నాయనీ ఎస్సై హిమబిందు పేర్కొన్నారు.

## అయిజ మండలంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు - కాంగ్రెస్ అభ్యర్థుల ఆధిక్యం

**ఐజ సూర్య న్యూస్ :** రెండవ విడతలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మం డలంలో రాజకీయ వాతావరణాన్ని మార్చేశాయి. మండలంలోని మొత్తం గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఫలితాల సరళిని గమనిస్తే, ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచారు. అయిజ మండలంలో మొత్తం 30 గ్రామ పంచాయతీలకు గాను, 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు విజయం సాధించారు. మరోవైపు, అధికా ర పార్టీ అయిన బి.ఆర్.ఎస్ (టి.ఆర్.ఎస్) 12 స్థానాల్లో గెలుపొం దగా, ఒక స్థానం స్వతంత్ర అభ్యర్థి వశమైంది. ఈ ఫలితాల్లో, కుర్వపల్లి, రాజాపూర్, జడదొడ్డి, గుడిదొడ్డి, తొత్తినోన్ దొడ్డి, వెంకటాపురం, కిష్టపురం వంటి ఏడు గ్రామ పంచాయతీలలో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ బలపరి చిన అభ్యర్థులు నౌరోజీ క్యాంప్ (బి. సత్యమ్మ), వేణి సోంపురం (బో య జనార్ధన్), కుట్కానూర్ (బిందాస్), ఈడిగోన్‌పల్లి (గొల్లమంజుల), బూంపురం (బోయలక్ష్మి), పులికల్ (మాణిక్యమ్మ), చిన్నతాండ్రపాడ్ (మహేశ్వ రమ్మ సుధాకర్ గౌడ్), ఉప్పల (తిమ్మోతి), మేడికొండ (లైజమ్మ), ఉప్పల క్యాంప్ (రాణెమ్మ) వంటి కీలక గ్రామాల్లో విజయ పతాకం ఎగురవేశారు. అంతేకాకుండా, సంకాపురం (రాజీవ్‌జాగీర్ధర్)లో కాంగ్రెస్ మద్దతుతో అభ్యర్థి గెలుపొందారు. ఏకగ్రీవమైన ఐదు స్థానాలు సైతం కాంగ్రె స్ పార్టీకి బలా న్ని ఇచ్చాయి. ఈ గణాంకాలు అయిజ మండలంలో కాంగ్రెస్ పార్టీ పట్టును పెంచాయని చెప్పవచ్చు. అలంపూర్లో అధికార పార్టీ అయిన బి.ఆర్.ఎస్ (టి.ఆర్.ఎస్) కూడా బింగిదొడ్డి (వెంకటేష్), సింధనూర్ (ఇంద్ర సేన గౌడ్), బైనపల్లి (ముక్తార్), యాపదిన్నె (వై.వి. జయశ్రీ), ఎక్లాస్ పురం (కురువ నాగన్న), కేశవరం (దేవరాజు), ఉత్తనూర్ (దగ్గు రాణెమ్మ), తూం కుంట (కృష్ణవర్ధన్‌రెడ్డి), కొత్తపల్లి (సురేష్) వంటి గ్రామాల్లో తమ స్థానాలను నిల బెట్టుకుంది. ఏకగ్రీవంగా ఎన్నికైన మూడు స్థానాలు బి.ఆర్.ఎస్ బలం చాటాయి. పార్టీలకతీతంగా జరిగిన ఎన్నికల్లో, మూగన్పల్లి గ్రామంలో స్వతం త్ర అభ్యర్థి నారమ్మ విజయం సాధించడం గమనార్హం. మొత్తం మీద అయిజ మండలంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చాయి. గెలుపొందిన సర్పంచ్‌లందరూ తమ గ్రామాలను అభివృద్ధి పథం లో నడిపించి, ప్రజల మద్దతును నిలబెట్టుకోవాలని రాజకీయ పరిశీలకులు ఆకాంక్షిస్తున్నారు.

## అభివృద్ధికి నోచుకోని పుల్లూరు.. ప్రజాప్రతినిధులు ఉన్న వెనుకబాటే..

### కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జి బెక్కం శ్రీకాంత్

**సూర్య ఉండవల్లి న్యూస్ :** గ్రామంలో బలమైన నాయకులు ఉన్న నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జి బిక్కం శ్రీకాంత్ అన్నారు. వివరాల్లోకి వెళితే... ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామం నేటికీ అభివృద్ధి నోచుకోలేదని వారి విమర్శించారు. 20 సంవత్సరాల నుంచి వెనుకబాటు తప్ప అభివృద్ధి లేదని. ఆర్డీఎస్ నీళ్లు లేక రైతన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో సువర్ణమ్మను ఆశీర్వదించాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నిలబెట్టిన అభ్యర్థి గెలిపిస్తే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రోడ్లు డ్రైనేజీలు మురుగు కాలువలు లేక గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొర తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. మీ అమూల్యమైన ఓటు పు టు బాల్ గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ను సన్మానించిన మాజీ ఎంఎల్ఏ



**రాజోలి సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికైన సి.గంగిరెడ్డిని మరియు వార్డు సభ్యులనుమాజీ ఎంఎల్ఏ సంపత్ కుమార్ ఘనంగా సన్మానించారు శాంతినగర్‌లొ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా సి. గంగిరెడ్డి మరియు వార్డు సభ్యులు కార్యకర్తలు కలవడానికి వచ్చిన వీరిని పూలమాల వేసిశాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో రాజోలి మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు పిదస్తగిరి కె.హసన్ పెద్దింటిమూగెన్న మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా? అయిజలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీజేపీ ఫైర్



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ పరిధిలోని అత్యంత రద్దీగల తెలంగాణ చౌరస్తా వద్ద ప్రధాన రహదారి మధ్యలో ఉన్న మిషన్ భగీరథ నల్లా కలెక్షన్ వాల్ వాహనదారులకు తీవ్ర ప్రమాదకరంగా మారిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. నిన్న బీజేపీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి నాయకులతో కలిసి తెలంగాణ చౌరస్తా వద్ద ఉన్న మిషన్ భగీరథ వాల్‌ను పరిశీలించారు. అనంతరం కంపాటి భగత్ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రహదారి మధ్యలోనే ఈ వాల్ ఉండటం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, వేగంగా వచ్చే వాహనాలకు ఈ వాల్ కనిపించకపోవడంతో ఏ క్షణంలోనైనా ఘోర ప్రమాదాలు జరిగే ప్రమాదం స్పష్టంగా ఉందని ఆయన హెచ్చరించారు. ఈ ప్రమాదకర పరిస్థితిని తొలగించాలని కోరుతూ మిషన్ భగీరథ ఏఈ మరియు ఇతర సంబంధిత అధికారులకు చాలా కాలంగా పలుమార్లు విన్నవించినా, వారు అప్పుడు-ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. సంవత్సరాలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని భగత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా, ప్రజల ప్రాణాల పట్ల ఏమాత్రం బాధ్యత లేకుండా వ్యవహరించడం నేరపూరిత నిర్లక్ష్యమే. ప్రమాదం జరిగితేనే స్పందించాలన్న ధోరణి ప్రభుత్వానికి ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బంది కలగకముందే సమస్య పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూ, కంపాటి భగత్ రెడ్డి తక్షణమే ఈ మిషన్ భగీరథ నల్లా కలెక్షన్ వాల్‌ను డైవర్ట్ చేసి, ప్రధాన రహదారిని పూర్తిగా సురక్షితంగా మార్చాలని తీవ్రంగా డిమాండ్ చేశారు. ఆలస్యం చేస్తే, బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తక్షణ చర్యలు తీసుకోకపోతే, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులదే అని భారతీయ జనతా పార్టీ స్పష్టం చేసింది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ నిర్లక్ష్య పాలనను ఇక సహించేది లేదని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, బూత్ అధ్యక్షులు మను రెడ్డి, రాజశేఖర్, ఖుషి, తెలుగు కృష్ణ, శివన్న, మల్లిఖార్జున్, కిరణ్, మెకానిక్ బాషా పాల్గొన్నారు.

## చిన్నతాండ్రపాడు సర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మండలం, చిన్నతాండ్రపాడు లో తాజాగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిన్నతాండ్రపాడు గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన టి. మహేశ్వరీ సుధాకర్ గౌడ్ ని, మరియు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను అల్లంపూర్ మాజీ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) ఎస్.ఏ. సంపత్ కుమార్ సన్మానించారు. సర్పంచ్ మహేశ్వరీ సుధాకర్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు మహేశ్వరీ సుధాకర్ గౌడ్ పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నూతన పాలకవర్గం చిన్నతాండ్రపాడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని" ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో చిన్నతాండ్రపాడు ప్రజలు తమ అభ్యర్థికి ఇచ్చిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కల్పించిన కళాకారులు



**ఇటిక్యాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఇటిక్యాల గ్రామంలో జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో ఓటు అవగాహన కార్యక్రమం పై తెలంగాణ సాంస్కృతి సారధి ప్రభుత్వ కళాకారుల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రాహుల్, హజరత్ తమ ఆటపాట మాటలతో. ప్రజలకు ఓటు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శిశు గృహను సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సోమవారం జిల్లా కేంద్రంలోని ఉన్న రాష్ట్ర సదనం,శిశు గృహలను సందర్శించారు. పిల్లల వసతి, ఆహారం, విద్య, వైద్య సదుపాయాలు, భద్రత తదితర అంశాలను పరిశీలించారు.పిల్లల హక్కులు, సంరక్షణ, భద్రతపై అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో శిశు గృహ, చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయానికి సహకారం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం శబరి పీఠం ఆవాస నిర్మాణానికి మండల పరిధిలోని పెద్ద జట్రం గ్రామానికి చెందిన వడ్ల నరసింహులు-వడ్ల వెంకటమ్మల కుమారుడు వడ్ల రాజ్‌కుమార్ సోమవారం దేవాలయానికి సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప దేవాలయ నిర్మాణంలో తమ కుటుంబాన్ని భాగస్వామ్యం చేసినందుకు తమకు పుణ్యం దక్కిందని తెలిపారు. దైవ కార్యంలో పాల్గొన్నవారికి దైవానుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని, అయ్యప్ప స్వామి సేవ చేయడం వల్ల తమ కుటుంబానికి అన్ని రకాల సుఖసంతోషాలు కలిగాయని అన్నారు. ఇప్పటికే దేవాలయానికి కిటికీ రెక్కలు అందించగా, ప్రస్తుతం రెండు జతల తలుపులు సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు భానుచందర్, వెంకట్ రాములు, ప్రవీణ్ తదితర స్వాములు పాల్గొన్నారు.

## ఏక పక్షంగా సాగిన గెలుపు



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రం లో ఆదివారం జరిగిన ఎన్నికలలో శ్రీరామ్ రెడ్డి కుటుంబం బలపరచిన సి.గంగిరెడ్డి వర్గం మరియు మాజీ సర్పంచ్ ఎం.వెంకటేశ్వరమ్మ గోపాల్ వర్గం ఉన్నారు ఓటర్లు ఒక వర్గం వైపు మొగ్గు చూపారు ఆదివారం ఉదయం నుండి జరిగిన కొనసాగిన పోలింగ్ మధ్యహ్నం 1గంట వరకు కొనసాగింది .భోజనవిరామం తరువాత ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది మొదట వార్డు మెంబర్ ఓట్లు లెక్కింపగా మొదటినుండీ సి.గంగిరెడ్డి వర్గం వారు ఆధిపత్యం కొనసాగించారు 16వార్డులలో 15వార్డులు గంగిరెడ్డి వర్గం వారు విజయం సాధించారు ఇక సర్పంచ్ ఓట్ల లెక్కింపు లో మొత్తం 10291ఓట్లలో 8302ఓట్లు80.62శాతం పోలైయ్యాయి. ఇందులో మాజీ సర్పంచ్ వేంకటేశ్వరమ్మ గోపాల్ కు 2985ఓట్లు రాగా ప్రత్యర్థి గంగిరెడ్డి కి 5087ఓట్లు వచ్చాయి . ఎన్నికల అధికారి సి గంగిరెడ్డి సర్పంచ్ గా ప్రకటించారు.

## శేషంపల్లిలో గట్టి పోటీ ఇచ్చిన గాయత్రి



**మల్దకల్ సూర్య న్యూస్:** ఆ గ్రామం ఎందరో ఆదర్శరైతులకు నిలయం. ఇంతవరకు శేషంపల్లి గ్రామంలో ఓట్లు ఒక వైపే పడేవి. కానీ నిన్న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో గ్రామానికి చెందిన గాయత్రీ పవన్ కుమార్ గట్టి పోటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంతమ్మ పోటీ చేసి గాయత్రి పై కేవలం 25 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. గాయత్రి వారి కుటుంబ సభ్యులు మాత్రమే ఇంటింటి ప్రచారం చేయగా ప్రత్యర్థి వైపు పలువురు ప్రచారం చేశారు. అయినా గాయత్రి గట్టి పోటీ ఇవ్వడంతో గ్రామస్తుల కాక మండలంలో పలువురు ఆశ్చర్యం చెందారు. ఆదరించి ఓట్లు వేసిన గ్రామస్తులకు గాయత్రీ పవన్ కుమార్ ధన్యవాదములు తెలిపారు.

## పోగుట్టుకున్న చరవాణి లను బాధితులకు అందజేసిన - ఎస్సై నందీకర్

### కృతజ్ఞతలు తెలియజేసిన సెల్ ఫోన్ బాధితులు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన బోయ హనుమంతు నేతువానిపల్లి గ్రామం గౌళ రమేష్ మద్దెలబండ గ్రామం లకు సంబంధించిన సెల్ ఫోన్ లు కొన్ని నెలల క్రితం చోరీకి గురవ్వడంతో అప్పట్లో మల్దకల్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారు. దీనిపై మల్దకల్ ఎస్సై. నందీకర్ కేసును దర్యాప్తు చేపట్టి కానిస్టేబుల్ విజయరాజు ద్వారా సిగ్నల్ ను ట్రేస్ చేయించి సెల్ ఫోన్ లను రికవరీ చేయించి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితులకు అందజేశారు.ఇందుకు బాధితులు ఎస్సై. నందీకర్ కు, కానిస్టేబుల్ విజయరాజు కు కృతజ్ఞతలు తెలిపారు.

## చదువులో పోస్ట్ గ్రాడ్యుయేట్...పంచాయతీ సర్పంచిగా పెద్దపల్లి అల్వాల శిరీష



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండలం పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన రెండవ విడత పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన అల్వాల శిరీష 237 ఓట్ల మెజారిటీతో గెలుపొందినారు.. ఈమె చదివింది పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంఏ తెలుగు పూర్తి చేసి,ఇంట్లో గృహిణిగా ఉంటూనే భార్త పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో రాజకీయంగా అడుగుపెట్టి మొదటి సారిగా ఎన్నికలలో పోటీ చేసి అత్యధిక మెజారిటీతో విజయ ఢంకా మోగించారు...అభివృద్ధి కోసం రాజకీయాలలో అడుగుపెట్టి గ్రామ ప్రజల మద్దతుతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.

## జనవరి 5 6 తేదీల్లో పిల్లలమర్రి బాలోత్సవం



**పాలమూరు సూర్యన్యూస్:** 2026 ఏడాది జనవరి 5,6 తేదీల్లో పిల్లలమర్రి బాలోత్సవం నిర్వహించనున్నట్లు పిల్లలమర్రి బాలోత్సవం అధ్యక్ష కార్యదర్శులు బెక్కం జనార్దన్, డాక్టర్ ప్రతిభ తెలిపారు. సోమవారం సుశ్రుత ప్రజా వైద్యశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని డిసెంబర్లో జరగాల్సిన పిల్లల మర్రి బాలోత్సవాలను నూతన సంవత్సరం మొదటివారం లో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఆట పాటలతోనే పిల్లల్లో మానసిక వికాసం, పరిపక్వత, సృజనాత్మకత వికసిస్తుందన్నారు. చదువుతోపాటు సంస్కృతిక రంగాల్లో విద్యార్థుల పాత్ర ఉండాలని, ప్రభుత్వాలు, విద్యారంగ సంస్థలు అందుకు కృషి చేయాలనే లక్ష్యంతో గత మూడేళ్లుగా పిల్లల మర్రి బాలోత్సవం, నాలుగవ పిల్లల జాతర నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్లో నిర్వహించనున్న ఉత్సవాల్లో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనేలా చూడాలని విద్యాసంస్థలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. వివరాలకు 93983 05993, 9490909780 సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలమర్రి బాలోత్సవం 2026 నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో పిల్లలమర్రి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాంజనేయులు, గౌరవ సలహాదారులు సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు జగపతిరావు, కోశాధికారి ప్రమోద్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి పాల్గొన్నారు.

## శ్రీసాయి స్కూల్ లో ఫ్రూట్స్ దినోత్సవం



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో ప్రీ ప్రైమరీ నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులు ఫ్రూట్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు శేషమ్మ, కరస్పాండెంట్ సాయిలీల,పాఠశాల సభ్యులు డాక్టర్ రేఖా మాట్లాడుతూ చిన్నారులకు చక్కని విద్యతో పాటు ప్రత్యక్షంగా అన్ని వస్తువులపైన అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం పాఠశాలలో ఫ్రూట్స్ దినోత్సవం, వెజిటబుల్ దినోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.చిన్నారి బాల బాలికలు ఒక్కొకరు పండ్ల చిత్రాలు చూపిస్తూ వాటి పేర్లు చెపుతుంటే చిలుక పలుకు వినట్లు ఉందని తెలిపారు. ఈ దినోత్సవం విజయవంతం చేసిన టీచర్స్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలప్ప, అమీనా, హెచ్.నర్సింహా, అనసూయ, లక్ష్మీ, సుమలత, మాధవి, సుమ ,శ్రావణి, సోనీ, ఉమా,శివలీల తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డ్ మెంబర్లను సన్మానించిన ఎమ్మెల్యే



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా మల్దకల్ మండలం పరిధిలోని అమరవాయి గ్రామ సర్పంచ్ తూము కృష్ణారెడ్డి సర్పంచిగా గెలుపొందారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గ్రామానికి ప్రథమ పౌరుడు మీపై ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించడం జరిగింది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉన్న గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మీ గ్రామానికి అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని తెలిపారు. సర్పంచ్ తుమ్ము కృష్ణారెడ్డి మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నన్ను ఆశీర్వదించడం ప్రజలకు నాకు అభివృద్ధి కోసం సర్పంచ్ అవకాశం ఇచ్చిన నా గెలుపు కోసం కృషి చేసి ఎమ్మెల్యేకి ధన్యవాదాలు. భవిష్యత్తులో గ్రామానికి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమా రంగంలో ఎఫ్‌డీఐ పెంపు ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరం
### - ఐసీఈయు హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు వి.రాజేశ్వర్

**పాలమూరు సూర్య న్యూస్:** భీమ రంగంలో 100శాతం ఎఫ్డిఐల (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు) పెంపు నిర్ణయం ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం కలగజేస్తుందని ఐసీఈయూ (ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్) హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు వి.రాజేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం డిసెంబర్ 12న ప్రో-క్యాపిటల్ ఆర్థిక సంస్కరణలకు ఆమోదం తెలిపడం సరైంది కాద ని పేర్కొన్నారు. వీటిలో భీమా చట్టాల (సవరణ) బిల్లుకు ఆమోదం తెలపడం 1999లో ఐఆర్‌డీఏ బిల్లును ఆమోదించిన భీమా రంగ జాతీయీకరణ నుండి విముక్తం చేయడమే అని తెలిపారు. మూలధనం సమస్యగా లేని భీమా రంగంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ప్రజలను మోసం చేయడమే అని ఆరోపించారు. మొత్తం మూలధనంలో ఎఫ్‌డీఐ వాటా కేవలం సుమారు 32 శాతమేనని, అయినా ఎఫ్డిఐ పరిమితి పెంచడం అనారోగ్యకరం అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకే కాకుండా దేశీయ భీమా సంస్థలపై ప్రతికూల ప్రభావాలు చూపే ఇలాంటి నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని ప్రకటనలో డిమాండ్ చేశారు. విదేశీ మూలధనానికి సంపూర్ణ స్వేచ్ఛ ఇస్తే భీమా రంగం క్రమబద్ధంగా వెనుకబాటుకు గురవుతుందన్నారు. అణగారిన వర్గాల ప్రయోజనాలను దెబ్బతీసే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వెంటనే విరమించుకోవాలని అఖిలభారత భీమా ఉద్యోగుల సంఘం పోరాటం కొనసాగిస్తుందని ప్రకటనలో తెలిపారు. విదేశీ మూలధనం దేశీయ మూలధనానికి ప్రత్యామ్నాయం కాదని, సంక్షేమ రాష్ట్రంగా ఉన్న భారత్‌లో, దేశ పౌరులకు లాభం చేకూరే విధంగా,ఆర్థిక అభివృద్ధి కోసం పొదుపులపై ప్రభుత్వ నియంత్రణ మరింత అవసరం అని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని, కార్పొరేట్ లాభాల కంటే ప్రజల ప్రయోజనాలు ప్రాధాన్యతగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు
### - మహబూబ్ నగర్ భూత్పూర్ కేంద్రాల్లో సిఐటియు జెండాల ఆవిష్కరణ





**పాలమూరు సూర్య న్యూస్:** డిసెంబర్ 31 నుండి జనవరి 4 తేదీ వరకు జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని సోమవారం నగరంలోని ఆ సంఘం అనుబంధ సంఘాల కార్యాలయాలతో పాటు, భూత్పూర్ మండల కేంద్రంలోను సీఐటీయూ జండాలను ఆ సంఘ నాయకులు ఆవిష్కరించారు. విశాఖపట్నంలో జరగనున్న మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జెండాలు ఆవిష్కరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ కురుమూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు వీ.కురుమూర్తి మాట్లాడారు. కార్మిక ఉద్యమాలను బలపతం చేయాలని,బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు ప్రజానీకం ఐక్యంగా తిప్పి కొట్టాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, కార్మిక సంక్షేమ ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు పోరాడుతుందన్నారు. అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు చంద్రకాంత్,రాజ్కుమార్, ఇతర నాయకులు ఎర్ర నరసింహులు బాలరాజు శేఖర్ కేశన్న గోనెల ఆంజనేయులు గోనెల రాజు, భూత్పూర్ మండల నాయకులు నారాయణ రమేష్ శ్రీశైలం రహమతుల్లా గౌసియా బేగం వరలక్ష్మి పాల్గొన్నారు.

## సయ్యద్ మర్దాన్ అలీ షా ఖాదిరీ (రహ్) మాసిక ఫాతెహా నిర్వహణ
### - శతాబ్దోత్సవ ఉర్సు షరీఫ్ ఏర్పాట్లకు అధికారిక ఆరంభం



**పాలమూరు సూర్య న్యూస్ :** సయ్యద్ మర్దాన్ అలీ షా ఖాదిరీ (రహ్) దర్గాహ్ ప్రాంగణంలో మాసిక ఫాతెహ ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఎమ్మెల్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహబూబ్‌నగర్ పట్టణం ఏర్పడకముందే సయ్యద్ మర్దాన్ అలీ షా ఖాదిరీ (రహ్) చరిత్ర ఉందని, ఇలాంటి అల్లియా కిరామ్ పవిత్ర అడుగుల వల్లే ఈ నగరం అభివృద్ధి చెందిందని తెలిపారు. వారి ఆశీర్వాదాల వలననే నేడు మహబూబ్‌నగర్ గంగా-జమునీ తహజీబ్‌కు ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని అన్నారు. కార్యక్రమం ముగింపులో హజ్రత్ సయ్యద్ అబ్దుర్‌రజాక్ షా ఖాదిరీ సాహెబ్ హృదయస్పర్శి దువా చేశారు. అలాగే రాబోయే రజబ్ నెల 22వ తేదీన నిర్వహించనున్న మహా శతాబ్దోత్సవ ఉర్సు షరీఫ్కు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.పవిత్ర సమావేశానికి మౌలానా ఖాజీ సఅదత్ అలీ చిష్తీ సాహెబ్ నిర్వాహకత్వం వహించారు. కార్యక్రమంలో సయ్యద్ ఘౌస్ ముయుద్దీన్ ఖాదిరీ, ఆయా ముస్లిం సంఘాల మత పెద్దలు సోదరులు మురీదులు భక్తులు పాల్గొన్నారు.

## తుంకుంట గ్రామంలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మండలం పరిధిలోని తుంకుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్నికల అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తీవ్ర గందరగోళం చెలరేగింది. పోలింగ్ ప్రక్రియలో చట్టవిరుద్ధమైన చర్యలు జరిగాయని ఆరోపిస్తూ, వెంటనే రీపోలింగ్ నిర్వహించాలని కోరుతూ సర్పంచ్ అభ్యర్థులు ఎంపీడీవో (మండల పరిషత్ అభివృద్ధి అధికారి) కి ఫిర్యాదు చేశారు. పోలింగ్ నిర్వహణ అధికారి (ఆర్ఓ) మరియు సిబ్బంది, తుది ఫలితాల ప్రకటన (డిక్లరేషన్) సమయంలో అభ్యర్థుల సంతకాలు తీసుకోకుండానే ఏకపక్షంగా ప్రకటించారని అభ్యర్థులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది చట్టాన్ని అవమానించడమే కాక, అభ్యర్థులను వ్యక్తిగతంగా అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు గోప్యతకు భంగం నిన్న జరిగిన పోలింగ్‌లో ఓటర్లు తమ సంతకాలు చేసిన కౌంటర్ ఫైల్తో పాటు బ్యాలెట్ పేపర్‌ను బ్యాలెట్ బాక్స్‌లో వేశారు. దీని వలన, కౌంటింగ్ సమయంలో ఏ ఓటరు ఎవరికి ఓటు వేశారో అధికారులు, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు మరియు వార్డు సభ్యులకు స్పష్టంగా తెలిసిపోయింది. ఓటు గోప్యత ఉల్లంఘన కారణంగా, గ్రామంలోని ప్రజల మధ్య కోపతాపాలు పెరిగి, ఘర్షణలు జరగవచ్చని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగం నిర్దేశించిన ఓటింగ్ విధానానికి పూర్తిగా విరుద్ధమని వారు పేర్కొన్నారు. కౌంటింగ్ సమయంలో పైన తెలిపిన బ్యాలెట్ లోపాన్ని అక్కడున్న ఎలక్షన్ సిబ్బంది దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, వారు 'ఏం కాదులే' అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, లెక్కింపును కొనసాగించారని అభ్యర్థులు వివరించారు. పోటీలో ఉన్న అభ్యర్థుల అభ్యంతరాలను, ఆమోదాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా, ఏకపక్షంగా ఫలితాలు ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు. ఈ తీవ్రమైన నిబంధనల ఉల్లంఘన మరియు ఎన్నికల అధికారుల నిర్లక్ష్యం దృష్ట్యా, గ్రామంలో ఎటువంటి అల్లర్లు చెలరేగకుండా ఉండేందుకు, ఎన్నికల నిబంధనలను పరిగణలోకి తీసుకుని తూముకుంట గ్రామ పంచాయతీలో వెంటనే రీపోలింగ్ నిర్వహించాలని సర్పంచ్ అభ్యర్థులు ఎంపీడీవో ని కోరారు. అలాగే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్నికల అధికారుల సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## డి.కె.బంగ్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉపసర్పంచ్ లను మరియు వార్డు సభ్యులను సన్మానించి న మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ , బిజెపి జిల్లా యువనాయకురాలు మరియు డీ.కే.స్నిగ్ధ రెడ్డి



**దరూర్ సూర్య న్యూస్:** మండల నుండి నిలహల్లి గ్రామ సర్పంచ్ రంగ రెడ్డి, చిన్న చింత రేవుల సర్పంచ్ రాజేష్ అయ్యా, కాపుల కుంట గ్రామ సర్పంచ్ జయమ్మ శేఖర్ రెడ్డి, ఖమ్మం పాడు గ్రామంలో మునెప్ప, నర్సన్ దొడ్డి గ్రామ సర్పంచ్ పర్ణిక రెడ్డి, మన్నా పురం యువరాజ్,కెటి దొడ్డి మండలంలోని పాగుంట గ్రామ సర్పంచ్ అంజనప్ప, ఈర్ల బండ గ్రామ సర్పంచ్ గౌళ్ల సువర్ణమ్మ, సన్మానించడం జరిగింది.మొదటి విడతలో గెలుపొందిన అభ్యర్థులను బిజెపి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డికె. అరుణమ్మ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ అందిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత జనంలోకి తీసుకువెళ్లాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు ఎంపీ డీకే అరుణమ్మ సూచనలు చేశారు.గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వా నిధులతోనని అన్నారు.గ్రామంలో జరిగే అభివృద్ధి పనులకు నిధులు కేంద్రం అందజేస్తుందని ప్రజలకు వివరించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఏ పథకానికి ఎన్ని నిధులు అందజేస్తుందనే సమాచారం తెలుసుకొని.. ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలందరి పై ఉందని అన్నారు.నిజాయితీగా, నిబద్ధతతో పని చేయాలని, నిరంతరం గ్రామాభివృద్ధి కోసం పాటుపడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని ఎంపీ డీకే అరుణ సూచించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికుమార్ ఎక్బోటే,శ్యామ్ రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, అక్కల రమా దేవి,జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి జిల్లా బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, పెద్ద ఎత్తున బిజెపి నాయకులు హాజరయ్యారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి : డీఎస్పీ నల్లపు లింగయ్య
### - ప్రజల భద్రతపై భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో భద్రతాభావం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు మూడో విడత ఎన్నికల సందర్భంగా ఊట్కూర్ మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పోలీసు అధికారులు, స్థానిక పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. "నిర్భయంగా ఓటేద్దాం %-% ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం, ఓటు మన హక్కు" అనే నినాదాలతో ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ప్రజలలో ధైర్యాన్ని నింపడం, అలాగే చట్టాన్ని ఉల్లంఘించేందుకు ప్రయత్నించే అసాంఘిక శక్తులు, రౌడీషీటర్లకు కఠిన హెచ్చరిక పంపడమేనని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా సున్నితమైన మరియు అత్యంత సున్నితమైన గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు. ప్రజలకు కీలక సూచనలు చేస్తూ, క్రిటికల్ గ్రామాలలో ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా, ఇతరులను భయపెట్టే ప్రయత్నాలు జరిగినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో ముఖ్యమని డీఎస్పీ తెలిపారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అండగా ఉంటుందని, ప్రజలు నిర్భయంగా ఓటు వేయడానికి అవసరమైన అన్ని రక్షణ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామ్‌లాల్, ఎస్సైలు రమేష్, భాగ్యలక్ష్మి రెడ్డి, ఎస్.ఎం. నవీద్, అశోక్ బాబు, రేవతి, ఆచారితో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**మక్తల్ సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మూడో విడతలో ఎన్నికలు జరుగనున్న మక్తల్, మాగనూరు కృష్ణా, నర్వ, ఊట్కూరు మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షంలో నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 920 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలం ఉప సర్పంచ్ లు వీరే..!

**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం వివిధ గ్రామాలలోని ఉప సర్పంచలను సోమవారం ఎన్నుకోవడం జరిగింది .ఆరేపల్లి ,కే జయమ్మ ,బాలకృష్ణాపురం దారపు సురేందర్ ,దేవరపల్లి కే భాగ్యమ్మ, జూరాల పెద్ద గోవిందు ,కత్తేపల్లి మన్యం రజిత ,మోట్లంపల్లి ఎడ్ల రాములు ,మూలమల్ల అశోక్ , పిన్నంచర్ల కళ్యాణ్ కుమార్ ,రేచింతల నరేష్, తిప్పడంపల్లి మారుమోని గట్టు, తూంపల్లి వనం శ్రీలక్ష్మి, గుంటిపల్లి ఎద్దుల ఎల్లన్న, మేడేపల్లి దొరబాబును ఎన్నుకోవడం జరిగింది.

## నేటినుండి రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

### ఈనెల 30న వైకుంఠ ఏకాదశి, 11 జనవరి కుడార్రై ప్రసాదం, 15 జనవరి గోదాదేవి కల్యాణోత్సవం

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు 1972 నుండి ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఈనెల 16న రేపటినుండి జనవరి 14 వరకు ప్రతిరోజు ప్రత్యేకంగా నిర్వహిస్తునట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ధనుర్మాస ప్రత్యేక పూజలలో ప్రతిరోజు సుప్రభాత సేవ ఆరాధన, వేద మూర్తులైన బ్రాహ్మణులచే పాశుర పఠనం, తిరుప్పావై సేవా కాలం, సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారిచే ప్రత్యేక భజనలు, ప్రత్యేక తీర్థప్రసాదాల పంపిణీ, సామూహిక కుంకుమార్చన, గోదామాతకు పుష్పాభిషేకం, భక్తుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం నాడు ప్రారంభం కావడంతో సాయంత్రం 6 గంటలకు ధనుర్మాసపు ప్రత్యేక పూజలు ప్రారంభించి,పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత భక్తులు ధనుర్మాస ప్రత్యేక పూజలలో పాల్గొని గోదాదేవి అమ్మవారి యొక్క కృపాకటాక్షాలు విశేషంగా పొందాలని ఆయన కోరారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు ధనుర్మాస పూజలకు రామాలయ ప్రధాన అర్చకులను నేరుగా లేదా 9440981253 లో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ 46 వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం కర్ణాటక దేవసుగుర్ లోని శ్రీ సూగుశ్వర స్వామికి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆనంతరంశివరాజ్ పాటిల్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ ప్రజా బాంధవుడు అభివృద్ధి ప్రదాత అనునిత్యం ప్రజా శ్రేయస్సును కోరే ప్రియతమ నాయకులు ప్రజా ప్రతినిధిగా ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. స్వామి వారి కృపతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు జీవితంలో మరెన్నో జరుపుకోవాలన్నారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో శివరాజ్ పాటిల్‌కు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సుగుర్ రెడ్డి,సతీష్ గౌడ, నంది ప్రకాష్,మల్లిఖార్జున్ స్వామి,ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గురుప్రసాద్, అధ్యక్షులు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, మల్ రెడ్డి, బాలు, రవి,బాలు, ఎల్ఐసి అశోక్ గౌడ్,బసన్న గౌడ, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కొన్నూరు పెద్ద తండా లో గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి పాత్లవత్ లక్ష్మీ నారాయణ

**మదనాపురం సూర్య:** మదనాపురం మండలం కొన్నూరు పెద్ద తండా లో 562ఓట్లు పోలింగ్ జరగగా స్వతంత్ర అభ్యర్థి కి 324ఓట్లు రాగా సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కేవలం 13ఓట్లు 218 ఓట్ల మెజారిటీతో పాత్లవత్ లక్ష్మీ



నారాయణ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా కొన్నూరు తండా సర్పంచ్ పాత్లవాత్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కొన్నూరు తండాకు సిసి రోడ్లు, త్రాగునీటి సమస్య, డ్రైనేజీ ఏ సమస్యలైనా ప్రజా అభిప్రాయం మేరకు సూచన సలహాలతో సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. నాకు ఇంతటి అవకాశం కల్పించిన తండావాసులకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.

## నేడు షటిల్ బ్యాడ్మింటన్ ఎంపికలు

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఎస్ జి ఎఫ్ అండర్ 19 షటిల్ బ్యాట్మెంటన్ సెలక్షన్స్ బాలబాలికలకు ఈరోజు డీ ఎస్ ఏ ఇండోర్ స్టేడియం గ్రౌండ్స్ మహబూబ్నగర్ లో జరుగును .క్రీడాకారులు టెన్త్ క్లాస్ ఒరిజినల్ మేమో ,బోనఫైడ్ ,ఆధార్ జిరాక్స్ తో 9 గంటలకు సాదత్ ఖాన్ పీడీ ఫోన్ నెంబర్ 8919871829 కి రిపోర్ట్ చేయాలని డాక్టర్ ఆర్ శారదాబాయి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## పోలింగ్ సామాగ్రి పంపిణీలో అప్రమత్తత అవసరం: కలెక్టర్ ఆదర్శ్ సురభి



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ (డిసెంబర్ 15):** వనపర్తి జిల్లా వ్యాప్తంగా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సోమవారం పానగల్, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల్లో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పానగల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, ఆర్వోలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేసే సమయంలో బ్యాలెట్ పేపర్లను ఆర్వోలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు అన్ని బ్యాలెట్ పేపర్లపై సక్రమంగా ముద్రించబడ్డాయో లేదో పూర్తిగా పరిశీలించిన తర్వాతే పంపిణీ చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వెలుపల అతికించే ఫారం–9 వివరాలు స్పష్టంగా, సరిగా రాసి అతికించాలని, ఈ రెండు అంశాల్లో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వొద్దని కలెక్టర్ హెచ్చరించారు. ఏవైనా తప్పిదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తూ, సందేహాలుంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా అభ్యర్థి లేదా వారి అధికారిక ఏజెంట్‌కే అనుమతి ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లను అనుమతించబోమని తెలిపారు. మూడో విడత పోలింగ్ జరగనున్న పానగల్, శ్రీరంగాపూర్, విపనగండ్ల, పెబ్బేరు, చిన్నంబావి మండలాల్లో డిసెంబర్ 15 సాయంత్రం 5 గంటల నుంచి ఎలాంటి ప్రచారం, ఓటర్ స్లిప్పుల పంపిణీ జరగకూడదని ఆదేశించారు. ఈ రెండు రోజుల్లో మద్యం, నగదు ప్రభావం కనిపించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పానగల్, శ్రీరంగాపూర్, పెబ్బేరు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఫారం–14 దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా సిబ్బందిసహకరించాలని సూచించారు. ఎన్నికల విధుల అపాయింట్‌మెంట్ ఆర్డర్ కాపీతో పాటు ఓటర్ ఐడీ లేదా ఇతర గుర్తింపు కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఓటు వేసిన వారిని ఓటర్ లిస్టులో నమోదు చేయాలని, ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో ఆయా మండలాల తహసిల్దార్లు, ఎంపీడీఓలు తదితర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అంబటి పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### - బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి జంబూల శ్రీవాణి హన్మంత్ రెడ్డి



**లింగాల, సూర్య న్యూస్ :** ఆదరించి సర్పంచుగా గెలిపిస్తే అంబటి పల్లి గ్రామ పంచాయతిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి సతీమణి బీఆర్ఎస్ బలపర్చిన అంబటి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి జంబూల శ్రీవాణి అన్నారు.సోమవారం గ్రామంలో సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను వేడుకున్నారు. గత 50 ఏళ్లుగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్ రెడ్డి మార్గదర్శకంలో జంబూల కుటుంబం అంబటిపల్లి అభివృద్ధి పాటుపడుతున్నదని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో తాను కూడా అంబటి పల్లి ప్రగతికి పాటుపడుతాను అన్నారు. విద్యాభివృద్ధి కోసం మొదటి ప్రాధాన్యత నిస్తూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆమె వేడుకుంటున్నారు. విజ్ఞాన భాండాగారమైన లైబ్రరీని ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు ఆధునికరించి విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అవసరమయ్యే విధంగా పుస్తకాలను అందుబాటులో ఉంచుతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల్లో సమస్యలను పరిష్కరించి, నిరుపేదలకు ఉన్నత విద్యకు చేయూతనందిస్తానని అన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం,వీధి దీపాలు, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి తోడ్పాటు అందిస్తానని, ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మురుగునీరు రోడ్లపై పారకుండా అండర్ డ్రైనేజీ ని ఏర్పాటు చేస్తానని, అంతర్గత రోడ్లను సీసీలుగా మార్చుతానని పేర్కొన్నారు. గ్రామ ప్రధాన కూడళ్లలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామానికి ప్రతీ రైతుకుసాగునీరం దించే విధంగాచర్యలు, తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుండి వచ్చే నిధులతో గ్రామాన్ని మోడల్ విలేజ్ తిర్చిదిద్ది అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని ఓట్లను అభ్యర్థిస్తున్నారు. బిఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి తరపున కుటుంబ సభ్యులు సైతం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ మహిళలను, యువతను ఆకర్షణీయంగా ఉంగరం గుర్తును తీసుకుని ప్రజలకు చూపిస్తూ ప్రచారం నిర్వహించారు. తనను ఆదరిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలను వేడుకున్నారు.

## ఊట్కూర్‌లో మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. అభ్యర్థులు పోటాపోటీగా ఓట్ల వేట ప్రారంభించారు. ఈ విడతకు సంబంధించిన పోలింగ్ ఈ నెల 17న జరగనుండగా, ఓటింగ్‌కు 48 గంటల ముందే ఎన్నికల ప్రచారం నిలిపివేయాల్సి ఉంటుంది. సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో అభ్యర్థులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన బీజేపీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా తీవ్రంగా ప్రచారం సాగిస్తున్నారు. సోమవారం మండల కేంద్రంలోని శివాజీ నగర్, భరత్ నగర్ తదితర ప్రాంతాల్లో మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్, విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రచార ప్రముఖుడు పగడాకుల బాలస్వామితో కలిసి బీజేపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎం. రేణుక భరత్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ ఫుట్‌బాల్ గుర్తుపై ఓటు వేసి తమ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. తమ అభ్యర్థి గెలిస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్తామని తెలిపారు. అలాగే గ్రామంలో ప్రధాన సమస్యలైన రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.

## లింగారెడ్డి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన : కావలి మొగులప్ప



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన టిడిపి మండల అధ్యక్షుడు కావలి మొగలప్పను పార్లమెంటు నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. అలాగే నారాయణ పేట పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మదర్ఉసెన్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మొగులప్ప గెలుపు శుభ సూచకం అని గుర్తు చేశారు. అదేవిదంగా మొగులప్ప కు ఓటు వేసి సహకరించిన అన్ని వర్గాల ప్రజల కు ధన్యవాదాలు తెలిపారు. మద్దూర్ మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బి శ్రీనివాస్ భార్య మల్లేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి కూడ శుభాభినందనలు తెలిపారు. టిడిపి ఎక్కడ ఉంది అనె వారికి ఇదే సమాధానం అని తెలిపారు.

## మేడికొండ సర్పంచ్‌గా లైజమ్మ ఘన విజయం : సన్మానించిన లక్ష్మీకాంత రావు



**ఐజ సూర్య న్యూస్ :** తాజాగా జరిగిన మేడికొండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడికొండ లక్ష్మీకాంత రావు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లైజమ్మ ఘన విజయం సాధించారు. లైజమ్మ మొత్తం 232 ఓట్ల మెజారిటీతో విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా, లక్ష్మీకాంత రావు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లైజమ్మ గారిని, ఉపసర్పంచ్ రాధమ్మ ని, మరియు గెలుపొందిన వార్డు సభ్యులను ప్రత్యేకంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ, లైజమ్మ గారు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "గ్రామ ప్రజలు లైజమ్మ గారిపై ఉంచిన విశ్వాసానికి తగ్గట్టుగా, కొత్త పాలకవర్గం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని" ఆయన పిలుపునిచ్చారు. మేడికొండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. లైజమ్మ విజయం సందర్భంగా, ఎన్నికల్లో సహకరించిన మరియు తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించిన మేడికొండ గ్రామ ప్రజలకు లక్ష్మీకాంత రావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొత్తగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి ఎన్నికల ఫలితాలే నిదర్శనం -ఎమ్మెల్యే యెన్నం



**పాలమూరు సూర్యన్యూస్:** ప్రజా ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసం, వారి ఆశీస్సులే గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయానికి మూల కారణమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఇటీవల ముగిసిన స్థానిక పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని మహబూబ్ నగర్ హన్వాడ మండలాల్లో 65 శాతం పైగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా, వార్డుసభ్యులుగా గెలుపొందారని తెలిపారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి గణనీయంగా ఓట్ల శాతం, సీట్లు శాతం పెరిగినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ప్రజలకు చేరుతున్నందువల్లే కాంగ్రెస్ పార్టీకి ఈ స్థాయి మద్దతు లభించిందన్నారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు ప్రజలు ఇచ్చిన మద్దతు మాత్రమే కాకుండా, కాంగ్రెస్ పార్టీపై వారు మోపిన బాధ్యతను కూడా సూచిస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిపక్ష సర్పంచులు తన వద్దకు వచ్చినా ఎలాంటి వివక్ష లేకుండా సహకరిస్తామని, అందరినీ కలుపుకొని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, మారెపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్ పాల్గొన్నారు.

## పొన్నకల్‌కి సాగునీరు అందించిన ఘనత మాదే : మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** పచ్చని పంటలతో కళకళలాడుతున్న పొన్నకల్ చెరువుకు సాగునీరు అందించిన ఘనత తమదేనని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు సోమవారం అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మహిమూద్ కు మద్దతుగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుడు ఊరిపేరునే తన ఇంటిపేరుగా మార్చుకున్న పొన్నకల్ మైమూద్ ను సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏకపక్ష గెలుపును అభినందించిన ఎంఎల్‌సి చల్లా వెంకట్రామిరెడ్డి



**రాజోలి సూర్య న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రం రాజోలి గ్రామమేజర్ పంచాయతీ ఎన్నికల్లో కీర్తిశేషులు శ్రీ రాంరెడ్డి గారి కుటుంబం తల్లి సుగుణమ్మ. భార్య సంధ్యశ్రీ రామ్ రెడ్డి అల్లుడు కిరణ్ రెడ్డి. బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సి.గంగిరెడ్డి 15 వార్డు మెంబర్ల ఏకపక్షంగా రాజోలి చరిత్రలో ఎన్నడు లేని లేనివిధంగా అత్యధిక మెజారిటీతో సర్పంచు ఉపసర్పంచ్ వార్డు మెంబర్లను గెలిపించడం ఇదే మొట్టమొదటిసారిగా గెలిపించినందుకు ఎమ్మెల్సీ చెల్లా వెంకట్రాం రెడ్డి మరియు ఎమ్మెల్యే విజయ్ రాజోలి ఉప సర్పంచ్ శ్రీమతి సంధ్య శ్రీ రామ్ రెడ్డి మరియు వార్డు మెంబర్లను అభినందించి వారిని సత్కరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుకు ఓటు వేసే సేరి సువర్ణమ్మను భారీ మెజార్టీతో గెలిపించండి

### - ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**పెబ్బేరు సూర్యన్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా సోమవారం ఉదయం మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సుగురు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మీ సేరి సువర్ణమ్మ ను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధిని చేసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలతో పాటు అభివృద్ధి చెందుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 3 విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మండలాలో, ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రచారానికి గ్రామాలలో అపూర్వస్పందన లభించింది. రాబోయే రోజుల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రత్యేకనిధుల ద్వారా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామ న్నారు. ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు రైతు భరోసా రైతు రుణమాఫీ వంటి పథకాలను ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. గ్రామాలు కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతాయని రాబోయే మరో మూడు సంవత్సరాలతోపాటు వచ్చే పది సంవత్సరాల కాలం పాటు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గుర్తులపై వేసి గెలిపించాలని అన్నారు. కొంతమంది మోసపూరితంగా ఓటు వేయించుకొని గ్రామాలను అభివృద్ధి చేయకుండా నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని అందుకోసం ప్రజలు ఆలోచించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి సర్పంచ్ లుగా గెలిపించాలని ఆయన సూచించారు. గ్రామ సర్పంచ్లతోపాటు వార్డు నెంబర్లను కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాయకులకు మీ అమూల్యమైన ఓటు వేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలనీ అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. మీ ఓటును వృధాగా ఇతర పార్టీలకు వేస్తే ప్రయోజనం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి. డైరెక్టర్ నరసింహనాయుడు. సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండ రామ్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్. పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు. షణ్ముఖి. హర్షవర్ధన్. రాముడు. రాజు. పవన్. రంజిత్, దయాకర్ రెడ్డి, సత్యం, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**చారకొండ, సూర్య న్యూస్:** మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని చారకొండ, తిమ్మాయిపల్లి, తురకలపల్లి గ్రామాల్లో రాష్ట్ర విద్యా కమిటి సభ్యుడు చారకొండ వెంకటేష్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రోడ్ షో నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీకే పట్టం కట్టాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓటర్లు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కోరారు. కార్యక్రమంలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాం గ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జమ్మికింది బాల్ రామ్ గౌడ్, వార్డు సభ్యుల అభ్యర్థులు, పీఏసీఎస్ డైరక్టర్ జగన్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు గోరేటి శివ, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, సీనయ్య గౌడ్, గజ్జ కొండలయ్య గౌడ్, పసుల వెంకట్ రెడ్డి, జెసిపి వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా ఆదరించండి

### - కోమటి కుంట సర్పంచ్ అభ్యర్థి సంకి రాజు



**లింగాల, సూర్యన్యూస్:** తనను ఆదరించి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది అభివృద్ధి పరచి ఆదర్శ గ్రామంగా చేస్తానని కోమటికుంట సర్పంచ్ అభ్యర్థి సంకి రాజు అన్నారు. సోమవారం ఇంటింటికి వెళ్లి తనకు గెలిపిస్తే గ్రామంలో చేయబోయే పనులను వివరిస్తూ బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామంలో సిసి రోడ్లు,వీధి దీపాలు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా దృష్టిస్తారిస్తానని అన్నారు. సర్పంచ్‌గా ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై సంపూర్ణ అవగాహనా ఉందని అందరి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ప్రజలకు సర్పంచ్‌గా బాధ్యతాయుతంగా పనిచేస్థానని అన్నారు. ప్రజలు అనునిత్యం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ గా తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాని కోరారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757